


# నవభూమి

## జిల్లా అనుబంధం

13 నవంబర్,2024 బుధవారం పేజీలు:11

www.epaper.navabhoomi.in


# టిడిపి బోర్డు చైర్మన్‌ను
# సన్మానించిన మంత్రి తుమ్మల





**హైదరాబాద్ నవంబర్ 12 నవభూమి స్టేట్ బ్యూరో చీఫ్:** టీటీడి బోర్డు నూతన చైర్మన్ గా ఎన్నికైన రాజగోపాల నాయుడు ని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి తుమ్మలనాగేశ్వరరావు. ఆ శ్రీవారి సన్నిధిలో దేవదేవుని సేవ చేసుకొనే భాగ్యం పొందినందుకు అభినందిస్తూ, మీకు మీ కుటుంబానికి ఎల్లవేళలా ఆ తిరుమలేశుని ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నట్టు తెలియజేశారు. ఆ దేవదేవుని సన్నిధికి వచ్చే భక్తులందరికి ఎలాంటి సమస్యలు ఎదురవ్వకుండా చూసుకోవాలని కోరారు. అలాగే తెలంగాణ రాష్ట్ర మంత్రులు ప్రజా ప్రతినిధులు నుండి వచ్చే సిఫార్సు లేఖలను ఆమోదించి ఆ దేవదేవుని దర్శించుకొనే భాగ్యాన్ని కల్పించాల్సిందిగా కోరడం జరిగింది.

# కలెక్టరేట్‌లో ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు
# స్వాగతం పలికిన కలెక్టర్, ఎస్పీ, ఐటీడీఏ పిఓ







**కొత్తగూడెం నవంబర్ 12 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కమిటీ సభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా ఐడిఓసి కార్యాలయంలో చైర్మన్, సభ్యులకు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజు, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్, ఇతర ఉన్నతాధికారులు ఘనంగా స్వాగతం పలికారు.

## మునగసాగు వైపు అడుగులు వేయండి!
# లాభాలు పొందండి!!

❑ **జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్**



**చంద్రుగొండ నవంబర్ 12 నవభూమి:** మునగ సాగులో లాభాలు అధికంగా వస్తాయని, మునగసాగు వైపు రైతులు అడుగులు వేసి లాభాలు పొందాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ పిలుపునిచ్చాడు. మంగళవారం స్థానిక రైతు వేదికలో జరిగిన మునగసాగుపై అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ మండలాలకు చెందిన రైతుల అవగాహన సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా హాజరై అవగాహన కల్పించారు. మునగసాగుకు ఉపాధిహామీ పథకంలో నూటికి నూరుశాతం సబ్సిడి వస్తుందని, ఒక ఎకరానికి రూ. 1.20 లక్షలు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. మునగసాగు ప్రస్తుతం మార్కెట్లో డిమాండ్ ఉందని, ప్రతి రైతు మునగసాగును చేసుకోవాలన్నారు. ప్రస్తుతం పండిస్తున్న పంటల్లో నాలుగుశాతం రైతులు మునగను సాగు చేస్తే మార్పు వైపు అడుగులు వేసిన్నట్లు అవుతుందన్నారు. ప్రస్తుతం మనం మునగను నిత్యవసరంగా వాడుకుంటున్నామని, రైతులు పండిస్తే మంచి లాభాలు ఆర్జించవచ్చన్నారు. మునగ ఏడు నెలల కాలంలోనే పంట దిగుబడి వస్తుందన్నారు. అధికారులు మునగ రైతులకు నిత్యం అందుబాటులో ఉంటూ, అవగాహన కల్పిస్తారన్నారు. పెట్టుబడి మొత్తం ఉపాదిహమి పథకంలో వస్తుందని, లాభాలు మాత్రం రైతులకు వస్తాయన్నారు. రైతులు నిర్భయంగా మునగను సాగుచేసుకోవచ్చని హామీ ఇచ్చాడు. మునగ వేసిన రైతులకు రిటేల్గాసాగుచేసుకోవచ్చని హామీ ఇచ్చాడు. మునగ వేసిన రైతులకు రిటేల్గా వ్యాపారులు తోటల వద్దకే వస్తారన్నారు. ఈ సందర్భంగా రైతులు అడిగిన ప్రశ్నలకు కలెక్టర్ అనుమానాలను నివృతి చేశాడు. సమావేశంలో డిఆర్డిఏ విద్యలత, ఎంపిడిఓ అశోక్, తహసీల్దార్ సంధ్యరాణి, ఏఓలు వినయ్, అనూష ఏపిఎం సంతోష్, ఏపిఓ శ్రీను, ప్రమీల, ఏఈఓలు, పీల్డ్ అసిస్టెంట్లు, జిపి సెక్రటరీలు, మునగరైతులు పాల్గొన్నారు.

# అడవి బిడ్డలకు అడుగడుగునా గండాలు

- రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర కుటుంబ సర్వే..ఈ పల్లెకు సర్వే ఏదీ?
- సిరిగుండం ఏ రాష్ట్ర పరిధిలో ఉందో తేల్చని అధికారులు
- రాష్ట్ర విభజన తర్వాత ఏపీకి పరిధిలోకి వస్తుందన్న అధికారులు
- జీపీఎస్ సర్వే ప్రకారం తెలంగాణ కిందకే వస్తారని తేల్చిన అటవీశాఖ
- రేషన్ కార్డులు,ఇతర సదుపాయాలు ఇవ్వకుండా నాన్చుతున్న అధికారులు



**చర్ల-నవభూమి:** అడవి తల్లిని నమ్ముకొని 30 ఏళ్ల క్రితం వలస వచ్చిన ఆదివాసీల బతుకులు నేటికీ దుర్భరంగానే ఉన్నాయి. ఓవైపు ప్రభుత్వ సహాయ, సహకారాలు కరవై..

మరో వైపు సరైన జీవనాధారం లేక బిక్కుబిక్కుమంటూ అడవిలోనే కాలం వెళ్లదీస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర కుటుంబ సర్వే జోరుగా సాగుతుంటే దుమ్ముగూడెం మండలం సిరిగుండంలో మాత్రం ఇందుకు భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయి. గ్రామంలో సమగ్ర కుటుంబ సర్వే చేపట్టకపోవడంతో వలస ఆదివాసీలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. తాము ఏ రాష్ట్ర పౌరులమో నిర్ధారించాలని, తమను తెలంగాణలోనే ఉంచాలని వేడుకుంటున్నారు.

ఓ స్వచ్ఛంద సంస్థ ముందుకు వచ్చి వలస ఆదివాసీల పిల్లల బాగు కోసం పాఠశాల ఏర్పాటు చేసింది. ఏడుగురు విద్యార్థులు హైస్కూల్ విద్యను దుమ్ముగూడెం మండలం కొత్తపల్లి ఆశ్రమ పాఠశాలలో అభ్యసిస్తున్నారు.

నారాయణరావుపేట అంగన్‌వాడీ కేంద్రం నుంచి పిల్లలు, బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహారం అందుతోంది. సిరిగుండంలో దాదాపు 44 కుటుంబాలు ఉన్నాయి. అయితే ఈ కుటుంబాలను సమగ్ర కుటుంబ సర్వే జాబితాలో చేర్చకపోవటంతో ఆందోళన చెందిన గ్రామస్థులు కలెక్టర్ జితేశ్ వి.పాటిల్, ఐటీడీఏ పీఓ రాహుల్, ఆర్డీఓ దామోదర్‌రావు, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్‌ను కలిశారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన తమ ఆదివాసీ గ్రామంలో సమగ్ర కుటుంబ సర్వే చేపట్టాలని మొరపెట్టుకున్నారు.

**సమస్య ఇదీ..**

తెలంగాణ రాష్ట్ర విభజన సమయంలో వీరందరూ ఏపీ పరిధిలోకి వస్తారని అధికారులు చెప్పారు. రేషన్‌కార్డులు, పోడు భూముల పట్టాల కోసం కొద్దిరోజులు ఏపీలోని ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ వలస ఆదివాసీలు తిరిగారు. అప్పట్లో కొందరు రేషన్ కార్డుల కోసం ఏపీ అధికారులకు దరఖాస్తులు సమర్పించారు. చివరకు జీపీఎస్ సర్వే ప్రకారం తెలంగాణ రాష్ట్రం కిందకే వస్తారని అటవీశాఖ అధికారులు స్పష్టం చేశారు. అధికారులు చేసిన తప్పిదాలు, సమన్వయ లోపం కారణంగా ప్రస్తుతం వారికి ఏ ప్రభుత్వమూ రేషన్ ఇవ్వటం లేదు. వలస ఆదివాసీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

# ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణకు పకడ్బందీ చర్యలు

- తెలంగాణ రాష్ట్ర షెడ్యూలు కులాల, షెడ్యూల్ తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య
- నెల రోజులలో ఎస్సీ, ఎస్టీ వర్గాల పెండింగ్ భూ సమస్యలు, కేసుల పరిష్కారానికి చర్యలు
- ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు మెరుగైన విద్య అందే దిశగా పటిష్ట చర్యలు
- విద్యార్థుల సంక్షేమానికి ప్రయోగాత్మక చర్యలు చేపట్టిన కలెక్టర్‌కు అభినందనలు
- ల్యాండ్, అట్రాసిటీ సమస్యలపై ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్, జిల్లా కలెక్టర్, సి.పి



**ఖమ్మం నవభూమి బ్యూరో, నవంబర్ 12:** ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర షెడ్యూలు కులాల, షెడ్యూల్ తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ల్యాండ్, అట్రాసిటీ సమస్యలపై ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో తెలంగాణ రాష్ట్ర షెడ్యూలు కులాల, షెడ్యూల్ తెగల కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, కమీషన్ గౌరవ సభ్యులు రేణికుంట్ల ప్రవీణ్, రాంబాబు నాయక్ లతో కలిసి పాల్గొన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అందుతున్న సంక్షేమ పథకాలు, ప్రీ, పోస్టు మెట్రిక్ రెసిడెన్షియల్ హాస్టల్స్, ఇందిరా మహిళా శక్తి, కార్పొరేషన్ రుణాలు దళిత బంధు, పెండింగ్ భూ సమస్యలు, అట్రాసిటీ కేసుల నమోదు వంటి వివిధ అంశాలను అధికారులు కమీషన్ కు వివరించారు. ఖమ్మం జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఉన్న వివిధ రకాల సమస్యలను సంబంధిత వర్గాల ప్రజలు కమీషన్ చైర్మన్ దృష్టికి తీసుకుని వచ్చారు. ఈ సందర్భంగా చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ, పెండింగ్ ఎస్సీ, ఎస్టీ రెవెన్యూ భూ సంబంధిత కేసుల పరిష్కారానికి అవసరమైన నివేదికలు తెప్పించుకోవాలని, మొత్తం పెండింగ్ దరఖాస్తులను నెల రోజుల వ్యవధిలోగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అంగన్వాడి కేంద్రాలలో అధికంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల ప్రజలు వెళ్తారని, ఇక్కడ అవసరమైన మౌళిక వసతులు కల్పించాలని అన్నారు. ఎం.జి.ఎన్.ఆర్. జి.ఎస్. పథకం క్రింద ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో అంగన్వాడీ కేంద్రాలకు 5 నుంచి 10 కోట్ల వరకు నిధులు పెట్టి కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వం ప్రణాళిక తయారు చేస్తుందని అన్నారు. ఖమ్మం జిల్లాలో స్థానిక ఎమ్మెల్యేలను సమన్వయం చేసుకుంటూ అద్దె భవనాల్లో ఉన్న 300 అంగన్వాడి కేంద్రాలకు సొంత భవనాలు మంజూరు చేయించుకోవాలని, డిసెంబర్ నెలలో ప్రారంభించి మార్చి నాటికి పనులు పూర్తి చేసే విధంగా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కమీషన్ చైర్మన్ అధికారులను ఆదేశించారు. ఖమ్మం జిల్లాలో విద్యార్థుల సంక్షేమం దిశగా ఆలోచించి కిచెన్ గార్డెన్ ల ఏర్పాటు, మధ్యాహ్న భోజన నాణ్యత పెంపు, ఆంగ్ల పరిజ్ఞానం పెంపుకు చర్యలు వంటి వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తున్న కలెక్టర్ ను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాలో అమలు చేస్తున్న కిచెన్ గార్డెన్, జిల్లా అధికారుల పాఠశాలల తనిఖీ వంటి కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని సిఫార్సు చేస్తామని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాలు అధికంగా ఉండే పంచాయతీ కార్మికులకు భీమా కల్పించడం సాహసోపేతమైన నిర్ణయమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అభ్యున్నతి ఆలోచనలతో శాంతియుత వాతావరణంలో ఖమ్మం జిల్లా అభివృద్ధిలో ముందుకు సాగుతుందని అన్నారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు గత మూడు నెలలుగా రెసిడెన్షియల్ పాఠశాలలు, మోడల్ స్కూల్స్, కేజీబీవీ లను సందర్శించి సమగ్రమైన రిపోర్టు అందించామని అన్నారు. గురుకులాల మరమ్మత్తులకు అవసరమైన నిధులను మంత్రి దృష్టికి తీసుకువెళ్లి త్వరగా మంజూరు అయ్యేలా చూడాలని కమీషన్ చైర్మన్ కలెక్టర్ ను కోరారు. పేద విద్యార్థులకు అండగా నిలుస్తూ డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచినందుకు ముఖ్యమంత్రి గారికి ఖమ్మం వేదిక ద్వారా కమీషన్ చైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు. సంక్షేమ పథకాలలో లోటు పాట్లను పరిష్కరించాలని అన్నారు. జిల్లాలో ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం అమలు చేయాలని, పోలీస్ స్టేషన్ కి వచ్చే ప్రజలతో మర్యాదగా ప్రవర్తించాలని, వారి సమస్యలను ఓపికతో వింటూ మానవీయ దృక్పథంతో పోలీసులు పని చేయాలని అన్నారు. పుత్తూరులో స్మశాన వాటికను నరేగా నిధులతో ఏర్పాటు చేయాలని సూచించారు. గుట్కా మందు, గంజాయి వంటి మాదకద్రవ్యాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతినెల చివరి వారంలో సివిల్ రైట్స్ అవగాహన కార్యక్రమాలు మొక్కుబడిగా కాకుండా పకడ్బందీగా జరగాలని కమీషన్ చైర్మన్ సూచించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, రెవెన్యూ సంబంధించి 40 ఎస్సి, ఎస్టీ దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, కమీషన్ ఆదేశాల మేరకు నెల రోజుల వ్యవధిలో వీటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఖమ్మం జిల్లాలో సాంఘిక సంక్షేమ శాఖకు సంబంధించి మొత్తం 41 ప్రీ



మెట్రిక్, 11 పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు అమలు చేస్తున్నామని అన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ క్రింద 8 పాఠశాలలు, 6 కార్పొరేట్ కళాశాలల్లో బలహీన వర్గాల పిల్లలకు విద్య అందిస్తున్నామని తెలిపారు. జిల్లాలో మొత్తం 13 రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలు, 1 రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల ఉన్నాయని, వీటిలో 8105 మంది విద్యార్థులు చదువుతున్నారని, 8 సొంత, 6 ప్రైవేట్ భవనాల్లో ఈ కళాశాలలు నడుస్తున్నాయని అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ద్వారా 8 రెసిడెన్షియల్ పాఠశాలలు నడుస్తున్నాయని అన్నారు. ఆంగ్ల మాధ్యమంలో విద్య బోధన జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు రెండు జతల ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ ఉచితంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు. జిల్లా అధికారులు ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేస్తూ మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలిస్తున్నారని తెలిపారు. పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు ముందుగా జిల్లాలోని 50 ప్రభుత్వ పాఠశాలలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసి కూరగాయలు పండిస్తున్నామని, రాబోయే రోజులలో 200 పాఠశాలలకు కిచెన్ గార్డెన్స్ విస్తరించే దిశగా చర్యలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు ఆంగ్ల భాషలో సంభాషించే దిశగా వారిని ప్రోత్సహించేందుకు 20 పాఠశాలల్లో ముందస్తుగా వుయి కెన్ లర్న్ అనే ప్రత్యేక కార్యక్రమం చేపట్టామని, రాబోయే నెల రోజులలో 200 పాఠశాలలకు ఈ కార్యక్రమం విస్తరిస్తామని తెలిపారు. మధిర అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 3322 దళిత బంధం యూనిట్లు గ్రౌండ్ చేసుకున్నామని, వీటి పని తీరుపై ఇటీవలే సర్వే నిర్వహించి 1400 యూనిట్లు డైవర్ట్ అయి ఉండటం గమనించామని అన్నారు. మొదటి దశలో సహాయం పొంది సరిగ్గా యూనిట్లు నడిపిన వారికి రెండవ దశ సహాయం విడుదల చేశామని అన్నారు. డైవర్టైన యూనిట్ ల పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పెరిగిన పడకల సంఖ్య ఆధారంగా బడ్జెట్ కేటాయింపులు జరుగనందున పారిశుధ్య సిబ్బందికి వేతనాలు పెండింగ్ ఉన్నాయని, జిల్లా మంత్రి వర్యులతో సమన్వయం చేస్తున్నామని త్వరలో ఈ సమస్య పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం క్రింద జిల్లాలో పోలీస్ శాఖ తరపున క్రియాశీలమైన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. కమీషన్ తరపు నుంచి వచ్చిన పిటీషన్లను సంపూర్ణంగా విచారించి చట్ట ప్రకారం చర్యలు చేపట్టామని తెలిపారు. కేసులు రిజిస్టర్ చేయడంలో ఎక్కడ అలసత్వం లేదని అన్నారు. ప్రతి సంవత్సరం సుమారుగా 80 నుంచి 90 కేసులు వస్తున్నాయని, వీటిని విచారించి సకాలంలో ఛార్జీ షిట్ నమోదు చేస్తున్నామని తెలిపారు. కేసులలో ఆధారాలు పకడ్బందీగా నమోదు చేస్తూ నిందితులకు శిక్ష పడేలా చర్యలు చేపట్టామని తెలిపారు. బాధితులకు అవసరమైన సహాయ, సహకారాలు అందిస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, అదనపు డిసిపి నరేష్ కుమార్, జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, జిల్లా అధికారులు, ఏ.సి.పిలు, ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.











నవభూమి



# ఎర్రుపాలెం అభివృద్ధికి రూ.18 కోట్లు నిధులు మంజూరు

**ఎర్రుపాలెం,నవభూమి, నవంబర్ 13 :**ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఏర్రపాలెం గ్రామ అభివృద్ధికి 18 కోట్ల రూపాయలు ముంజూరు చేసినందుకు గ్రామకాంగ్రెస్ పార్టీ నాయకులు హార్షం వ్యక్తం చేశారు.ఎర్రుపాలెం అభివృద్ధి పనులలో భాగంగా రింగ్ సెంటర్ ను పూర్తి అదునాతన సౌకర్యా లు కల్పించడంతోపాటుగా డివైడర్స్,సెంటర్ లైటింగ్ సిస్టమ్,ఉధ్యాన వనాలతో సుందరంగా ఆదునిక రించుటకుగాను ఈ మొత్తంను ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క మంజూరు చేయించారని గ్రామ కాంగ్రెస్ నాయకులు తెలిపారు.ఎర్రుపాలెం అభివృద్ధికి నిధులు మంజూరు చేయించిన భట్టి విక్రమార్కకి ఏర్రు పాలెం,పరిసర గ్రామాల ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ మండల మీడియా బాధ్యులు మల్లెల లక్ష్మణరావు,సొసైటీ వైస్ ప్రెసిడెంట్ కడియం శ్రీని వాసరావు,సూరంశెట్టి బాస్కర రావు,కోటపాటి తిరుమల రావు,మొగిలి అప్పారావు,గుర్రాల పుల్లారెడ్డి,బుర్రా నారాయణ,సూరంశెట్టి. రాజేష్,మెట్టు కృష్ణ, దేవరకొండ వెంకట రత్నం, గుడేటి బాబురావు,నంద్రు జనార్దన్,దేవరకొండ అనిల్ కుమార్,కోలకంటి వీర వసంతరావు,వేములపల్లి వాసు,కొండ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

# మండల వ్యవసాయ అధికారిగా బోయినపల్లి సాయి శివ



**ఎర్రుపాలెం, నవభూమి, నవంబర్ 13 :** ఎర్రుపాలెం మండల వ్యవసాయశాఖ అధికారిగా బోయినపల్లి సాయిశివ మంగళవారం స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సాయి శివ మాట్లాడుతూ మండల రైతులకు అందుబాటులో ఉండి వారికి సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు.రైతులకు కావలసిన ఎరువుల సరఫరాపై,పంటలకు అవసరమైన సూచనలు అందిస్తానని తెలిపారు. మండల రైతులకు వ్యవసాయంలో జాగ్రత్తలు, ఆధునిక పద్ధతులు అమలు చేయడంలో ఏఈఓ లతో కలిసి తన పూర్తి సహకారం అందిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో బాలకృష్ణ, దుర్గాభవాని,ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# అశ్వాపురం తహసీల్దార్ కార్యాలయంలో ఉద్యోగుల నిరసన: వికారాబాద్ జిల్లా కలెక్టర్‌పై దాడిని ఖండించిన తహసీల్దార్




**అశ్వాపురం నవంబర్ 12 నవభూమి:** అశ్వాపురం మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో మంగళవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ పై అక్రమ దాడి చేసిన దానికి నిరసనగా అశ్వాపురం తహసీల్దార్ కార్యాలయంలో ఉద్యోగులు నల్ల బ్యాడ్జి లు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ స్వర్ణ మాట్లాడుతూ రెవిన్యూ ఉద్యుగులపై అక్రమ దాడిని ఖండిస్తున్నమ్మన్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. ప్రజల సమస్యలపై నిరంతరం స్పందిస్తూ ప్రజలతో మమేకమయ్యే రెవిన్యూ ఉద్యుగులకు అబద్రత బావం ఏర్పడటం బాధాకరమన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ స్వర్ణ, ఆర్ ఐ లు కాంతయ్య, లావణ్య, యుడిసిలు రాజేశ్వరరావు, నర్సింహారావు, సిబ్బంది అను, వెంగలరావు, సర్వేష్, మురళి, మల్లేష్, రాజేష్, రవి, ముత్యం, కన్నమ్మ, సతీష్, సత్యనారాయణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్య కొనుగోలుకు సిద్ధంగా ఉండాలి

- కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని వసతులు
- ధాన్యంకొనుగోలు కేంద్రాలపై మండలాల వారిగా అధికారులతో సమీక్ష చేసిన అదనపు కలెక్టర్లు







**ఖమ్మం కలెక్టరేట్, నవభూమి, నవంబర్ 12 :** ధాన్య కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులతో కొనుగోలుకు సంసిద్దంగా ఉండాలని అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లు అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మండల తహసిల్దార్లు, ఎంపిడిఓ లతో ధాన్య కొనుగోలు కేంద్రాల నిర్వహణపై అదనపు కలెక్టర్లు సమీక్షించారు. మండలాల వారిగా ధాన్య కొనుగోలు కేంద్రాలు, సన్న, దొడ్డు రకాల కొనుగోళ్ళకు ఎన్ని కేంద్రాలు, కేంద్రాలకు సరిపోను స్థల లభ్యత, వసతులు, పరికరాలు అన్ని ఉన్నవి, ధాన్యం కొనుగోలుకు వస్తుందా, సమస్యలు ఉన్నాయా అదనపు కలెక్టర్లు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో 288888.78 ఎకరాల్లో వరి సాగుచేయగా, 664444.2 మెట్రిక్ టన్నుల దిగుబడి అంచనా ఉన్నట్లు వారు అన్నారు. మొత్తం 324 ధాన్య కొనుగోలు కేంద్రాల ఏర్పాటుచేసినట్లు వారు తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో 31008 ఎకరాల్లో వరి కోతలు జరగగా, 25672 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు చేరినట్లు అదనపు కలెక్టర్లు అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం 24 గంటల లోపు సంబంధిత మిల్లుకు రవాణా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రతి కొనుగోలు కేంద్రంలో టార్పాలిన్లు అందుబాటులో ఉండాలన్నారు. ఎఫ్ఏక్యూ ప్రమాణాల పై రైతులకు అవగాహన కల్పించాలని, తేమ శాతం, తాల్ సరిచూసుకొని ధాన్యం కేంద్రాలకు తెచ్చే విధంగా చైతన్యపరచాలని తెలిపారు. రోడ్లపై ధాన్యం ఆరబోతపై ప్రమాదాలు జరగకుండా, ప్రజల రక్షణకు చర్యలు చేపట్టాలన్నారు. %ూష్ఱజఱఎ% కేంద్రాల మార్పులు, చేర్పులు ఉంటే వెంటనే దృష్టికి తేవాలని అదనపు కలెక్టర్లు అన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, మండల తహశీల్దార్లు, ఎంపిడివోలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మద్దతు ధర చెల్లింపులో రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- మద్దతు ధరపై రైతులకు అవగాహన కల్పించాలి
- ప్రైవేటు వ్యాపారులకు నోటీసులు జారీ చేసి లైసెన్స్ రద్దు చేయాలి
- ఖమ్మం వ్యవసాయ మార్కెట్ యార్డును ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం నగరం, నవభూమి, నవంబర్ 12:** రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవని, పత్తి పంటకు మద్దతు ధర కంటే తక్కువ చెల్లించే చర్యలను సహించేది లేదని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ యార్డును ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా పత్తిని రైతుల వద్ద నుండి మద్దతు ధర కంటే తక్కువగా చెల్లించి కొనుగోలు చేసినట్లు తెలిసి సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తి పంటకు లభిస్తున్న ధర మొదలగు వివరాలను కలెక్టర్ రైతుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,మార్కెట్ లో పత్తి పంట తేమ శాతం పరిశీలించకుండా కొనుగోలు చేయరాదని, ఇది నిబంధనలకు విరుద్ధమని తెలిపారు. పత్తి పంట తేమ శాతం పరిశీలించి 12 శాతం వరకు ఉంటే మద్దతు ధర చెల్లించాలని తెలిపారు. తేమ శాతం పరిశీలించకుండా రైతుల వద్ద నుంచి తక్కువ ధరకు పత్తి పంట కొనుగోలు చేయడం దారుణమని, దీనిని అరికట్టేందుకు మార్కెటింగ్ శాఖ అప్రమత్తంగా ఉండాలని, మద్దతు ధర కంటే తక్కువకు పంట కొనుగోలు చేసేందుకు వీలులేదని కలెక్టర్ స్పష్టం చేశారు. నిబంధనలను పరిశీలించకుండా రైతులను మోసం చేస్తూ కొనుగోలు చేయడాన్ని కలెక్టర్ తీవ్రంగా తప్పుపట్టారు. రైతులకు మద్దతు ధరపై అవగాహన కల్పించాలని, ఒక రెండు రోజులు ఆరబెట్టుకొని వస్తే మద్దతు ధర లభిస్తుందని తెలిపాలని, లేదా పంట ఇప్పుడే అమ్మాలంటే నిబంధనల ప్రకారం ధర చెల్లించాలని, ఇష్టానుసారం తేమ శాతం పరిశీలించకుండా కొనుగోలు చేయడానికి వీలు లేదని కలెక్టర్ వ్యాపారులను హెచ్చరించారు. మార్కెట్ యార్డులో ప్రైవేట్ వ్యాపారులు కొనుగోలు చేసే ప్రతి పంట ప్రక్రియను మార్కెటింగ్ అధికారులు నిరంతరం పరిశీలించాలని, రైతులకు మద్దతు ధర లభించేలా చూడాలని, తేమ శాతం దానికి అనుగుణంగా ఉండే ధర వివరాలను రైతులకు తెలియజేయాలని కలెక్టర్ మార్కెటింగ్ అధికారులకు ఆదేశించారు. రైతులను మోసం చేస్తూ తక్కువ ధరకు పంట కొనుగోలు చేసిన ప్రైవేట్ వ్యాపారులకు నోటీసులు జారీ చేయాలని, తేమ శాతం ప్రకారం రైతులకు ధర చెల్లించని పక్షంలో లైసెన్స్ రద్దు చేయాలని కలెక్టర్ మార్కెటింగ్ అధికారిని ఆదేశించారు. మార్కెట్ యార్డులో అవసరమైతే అదనంగా పది మంది సిబ్బందిని తేమ శాతం పరిశీలనకు విధులలో చేర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ ఆకస్మిక తనిఖీలో జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీం, మార్కెట్ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.









# రైతులకు రుణాలు అందించిన సొసైటీ చైర్మన్ అనుమోలు



**ఎర్రుపాలెం,నవభూమి, నవంబర్ 13:** మండల పరిధిలోని అయ్యవారి గూడెం సహకార సంఘము పరిధిలోని రైతులకు సొసైటీ అధ్యక్షులు అనుమోలు సాంబశివరావు మంగళవారం నూతన రుణాలను ఎర్రుపాలెం లోని కేంద్ర సహకార సంఘ బ్యాంకులో మేనేజర్ దివ్య తో కలసి అందించారు.ఈ సందర్భంగా చైర్మన్ సాంబ శివరావు మాట్లాడుతూ అయ్యవారిగూడెం సహకార సంఘంలో నూతనముగా 29 మంది రైతులకు గాను 25 లక్షల 29 వేల రూపాయలు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెనేజర్ దివ్య,అసిస్టెంట్ మేనేజర్ సుధాకర్,క్యాషివేర్ మౌనిక,జానీ,సంఘు సెక్రెటరీ మోహనరావు, సంఘు సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# తూరుబాక వంతెనను త్వరగా నిర్మించండి





**దుమ్ముగూడెం నవంబర్ 12 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం తూరుబాక గ్రామంలో ప్రతినిత్యం రద్దీగా ఉండే ప్రధాన రహదారిపై ఉన్న ఒక వంతెన అకస్మాత్తుగా సగం కూలిపోవడంతో అప్పుడు సంబంధిత అధికారులు ప్రయాణికులకు ఇబ్బంది జరగకుండా పక్కనుంచి డైవర్షన్ రోడ్డు వేశారు. ఆ రోడ్డు వేయడం వల్ల ప్రయాణికులు అటుగా ప్రయాణిస్తున్నారు. సుమారుగా ప్రతిరోజు వందకు పైగా ఇసుక లారీల రోడ్డుపై వెళ్తుండటంతో నామమాత్రంగా వేసిన రోడ్డు కనుక ఆ రోడ్డు అంత గుంతల మయంగా మారటమే కాకుండా విపరీతమైన దుమ్ము దూళీ లేసి ఆ లారీలు వెనకాల ప్రయాణించే ప్రయాణికులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. ఆటో మీద వెళ్లే వాళ్లే కాకుండా టూ వీలర్ మీద వెళ్లే ప్రయాణికులు కూడా లారీల వల్ల లెగిసే దుమ్ము వల్ల కళ్ళల్లో పడి చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. అంతేకాకుండా రాత్రి వేళల్లో ఆ దుమ్ము లేచి రోడ్డు కనిపించకుండా ఇబ్బందులకు గురవుతున్నారు. భద్రాచలం నుంచి వెళ్లే కొంతమంది లారీలు వారు రిపేర్ అయిన వంతెన మీద నుంచి విపరీతమైన స్పీడ్ తో వెళుతున్నారు. దానివల్ల వంతెన పూర్తిగా కూలిపోయి ప్రమాదం జరిగే అవకాశం ఉంది. ఆ నామమాత్రంగా వేసిన ఆ డైవర్షన్ రోడ్డు వల్ల వాతావరణంలోకి లెగిసే దుమ్మి ధూళి వల్ల ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం కూడా ఉంది ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకొని అటువంటి సమస్యలు పునరావడం కాకుండా చూడగలరని ప్రయాణికులు స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

# గ్రూప్- 3 పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ
- నవంబర్ 17న రెండు సెషన్స్, 18న ఉదయం గ్రూప్ 3 పరీక్షల నిర్వహణ
- 87 పరీక్షా కేంద్రాలలో 27 వేల 984 మంది అభ్యర్థులకు ఏర్పాట్లు
- గ్రూప్ 3 పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్







**ఖమ్మం,కలెక్టరేట్, నవభూమి, నవంబర్ 12:** ఖమ్మం జిల్లాలో గ్రూప్-3 పరీక్షల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి టిజిపిఎస్సి గ్రూప్ -3 పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించి, పరీక్షా నిర్వహణ విధుల అధికారులకు చేపట్టాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఆదేశాల ప్రకారం నవంబర్ 17 ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లు, నవంబర్ 18న ఉదయం గ్రూప్ 3 పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు పక్కాగా జరగాలని అన్నారు. పరీక్ష ముందు రోజు, పరీక్ష రోజు పరీక్ష నిర్వహణ విధుల అధికారులు చేయవలసిన పనులపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. గ్రూప్-3 పరీక్షకు జిల్లాలో మొత్తం 27 వేల 984 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని, వీరి కోసం 87 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేసినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. పబ్లిక్ సర్వీస్ కమీషన్ సూచనల ప్రకారం ఖమ్మంలోని విజయ ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్, ఎస్.బి.ఐ.టి ప్రిన్సిపాల్ లను రీజనల్ కో ఆర్డినేటర్లుగా నియమించడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. పరీక్షకు సంబంధించి ప్రశ్నాపత్రాలు, ఇతర ముఖ్యమైన సామాగ్రి ప్రభుత్వ వైద్య కళాశాల ఓల్డ్ ట్రెజరీ రూమ్ లో భద్రపరచడం జరుగుతుందని అన్నారు. ప్రతి 3 నుంచి 5 పరీక్ష కేంద్రాలకు తహసిల్దార్ ఆధ్వర్యంలో ఫ్లయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేసామని, ఏ దశలోనూ పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా పరీక్షలు జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ సూచించారు. గ్రూప్-3 పరీక్షల నిర్వహణకు ఎంపిక చేసిన పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి అక్కడ అవసరమైన మౌళిక వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రశ్నా పత్రాలను పరీక్షా కేంద్రాలకు తరలించేందుకు వీలుగా ఎంపీడీవోలను జాయింట్ రూట్ అధికారులుగా నియమించామని అన్నారు. ప్రతి 150 మంది అభ్యర్థులకు ఒక జూనియర్ అసిస్టెంట్ క్యాడర్ సిబ్బందిని ఐడెంటిఫికేషన్ అధికారులుగా నియమించామని, ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా పరిశీలించి పరీక్షా కేంద్రంలోకి అనుమతించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్వో ఎం. రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, పరీక్షల కోఆర్డినేటర్లు కలెక్టరేట్ ఏవో అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి: మల్లు నందిని



**ఎర్రుపాలెం నవభూమి నవంబర్ 13** విద్యార్థులు చదువుతోపాటుగా క్రీడల్లో మంచి నైపుణ్యాన్ని ప్రదర్శించి ఉన్నత శిఖరాలను చేరాలని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ అధ్యక్షు రాలు మల్లు నందిని అన్నారు.ఎర్రు పాలెం మండల పాఠశాలల క్రీడల పోటీలను బనిగండ్లపాడు జూనియర్ కళాశాలలో మంగళవారం నిర్వ హించారు.బాల బాలికల కు కబడ్డీ,ఖో ఖో పోటీలను నిర్వహించి విజేతలకు మల్లు నందిని చే బహుమతులు అందించారు.టోర్నమెంటు బనిగండ్లపాడు పూర్వ విద్యార్థులు కోన రమేష్, జంగా గుర్నాథ్ రెడ్డి ఆధ్వ ర్యంలో నిర్వహించారు. బాలురు విభాగం కబడ్డీ మొదటి బహుమతి జడ్పీఎస్ఎస్ భీమవరం పాఠశాల విద్యార్థులు , ద్వితీయ బహుమతి శ్రీ భాస్కర మెమోరియల్ మీ నవోలు పాఠశాల విద్యా ర్థులు గెలుపొందారు.ఖో ఖో బాలికల విభాగం మొదటి బహుమతి జడ్పీహెచ్ఎస్ భీమవరం పాఠశాల విద్యార్థులు, ద్వితీయ బహుమతి జెడ్పిహెచ్ఎస్ మాము నూరు పాఠశాల విద్యా ర్థులుగెలుపొందారు.కబడ్డీ బాలికల విభాగం మొదటి బహుమతిశ్రీ భాస్కర మీనవోలు పాఠశాల విద్యార్థులు,ద్వితీయ బహుమతిజడ్పీహెచ్ఎస్ ఎరుపాలెం పాఠశాల విద్యార్థులుగెలుపొందారు. కోకో బాలుర విభాగం మొదటి బహుమతి జెడ్పిహెచ్ఎస్ భీమవరం పాఠశాల విద్యార్థులు, ద్వితీయ బహుమతి జెడ్పిహెచ్ఎస్ ఎరుపాలెం పాఠశాల విద్యార్థులు గెలుపొందారు. గెలుపొంది న పాఠశాలలవిద్యార్థులకు అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని చేతుల మీదుగా బహుమతులు అందించారు.ఈ సందర్భం గా నందిని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులు కష్టపడి చదివి క్రీడల్లో రాణించి ఉన్నతమైన చదువులు చదువు కోవాలని అన్నారు. తొలుత మల్లు నందినికి విద్యార్థులు పూలు చల్లుకుంటూ ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రవికుమార్, రామారావు,తిరుపతి రెడ్డి, విశ్వేశ్వరరావు,కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి , ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, శీలం ప్రతాపరెడ్డి,బండారు నరసింహారావు,వేజెండ్ల సాయికుమార్,అను మోలు కృష్ణారావు, యరమల పూర్ణచంద్ర రెడ్డి,శీలం శ్రీనివాస్ రెడ్డి, మల్లెల లక్ష్మణరావు, గంటా తిరుపతమ్మ,జంగా పుల్లారెడ్డి,షేక్ ఇస్మాయిల్, కంచర్ల వెంకట నరసయ్య, శీలం అక్కిరెడ్డి,యెన్నం పిచ్చిరెడ్డి,దేవరకొండ రాజీవ్ గాంధీ,బాబురావు, దేవరకొండ శ్రీను,ఎస్సై వెంకటేష్,సిబ్బంది పాల్గొన్నారు.



# 24న కమ్మ వన సమారాధన

## వనభోజన కార్యక్రమాలను పరిశీలించిన కమ్మ మహాజన సంఘ నేతలు



**ఖమ్మం, నవభూమి నవంబర్ 12:** ఖమ్మం కమ్మ మహాజన సంఘం ఆధ్వర్యంలో కార్తీక మసం సందర్భంగా ఈనెల 24న వన సమారాధాన (వన భోజనా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు కమ్మ మహాజన సంఘం నేతలు తెలిపారు. మంగళవారం వెలుగుమట్ల అంచీ పార్టులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ ఏడాది ప్రత్యేకంగా వనంలోనే వన భోజనాలు పెట్టాలనే ఆలోచనతో విమాత్నంగా ఖమ్మం నగర పరిధిలోని వెలుగుమట్ల అటవీ ఏరులో ఎడమ వన సమారాధాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. వన భోజనాల కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కమిటీలను ఏర్పాటు చేశామని వారు తెలిపారు. పార్టీలకు అతీతంగా జరిగో ఈ కార్యక్రమానికి కమ్మ సోదర, సోదరముణులు అందరూ విజయవంతం చేయాలని కోరారు. వన భోజకాల కార్యక్రమంలో ఈ ఏడాది ఆటపాటలతో పాటు పలు సంస్కృతిక కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు అలిపారు. అదేవిధంగా గ్రాచీలు కీడలైనటువంటి కబడ్డీ, వాలీబాల్, ఇతరత్రా పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఖమ్మల నగరం లోని అన్ని ప్రధాన సెంటర్ల నుంచి వెలుగుమట్ల పార్చుకు బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి కమ్మ ప్రజాప్రతినిధులం దరిని ఆహ్వానిస్తున్నామని నిర్వహకులు తెలిపారు. ఈ సమావేశులో నిర్వహకులు మొళ్ల సురేష్ గుడవల్లె నాగేశ్వరరావు, రావూరి సైదబాబు, చంద్ర రాలబాబు, మిక్కిలినేని నరేంద్ర, జట్ల శ్రీను పోట్ల వీరేందర్, సరిపూడి సతీష్, తూము శివ, నెల్లూరి కోటేశ్వరరావు, బోండ్డ సత్యనారాయణ తడితరులు పాల్గొన్నారు.

# అందుబాటు ధరల్లో వైద్యం అందించాలి

## పోస్టర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్

**కొత్తగూడెం నవంబర్ 12 నవభూమి ప్రతినిధి:** అందుబాటు ధరల్లో వైద్యం అందించాలి పేదలకు సేవ చేయాలనే సంకల్పంతో సేవ చేస్తున్న డాక్టర్ బిందుపల్లవిని వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, పట్టణ ప్రముఖులు, వైద్యులు, ప్రశంసించారు. బిందుపల్లవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో మంగళవారం 17వేలకి అన్ని రకాల ఆపరేషన్లు చేస్తున్న పోస్టర్లు వీరు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చుట్టుపక్కల పల్లెలో గిరిజన ప్రాంత ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం తక్కువ ధరల్లో అనేక ఆపరేషన్లు చేస్తున్న డాక్టర్ బిందుపల్లవి నీ అభినందించారు. సేవలు ఇలాగే కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు నాగరాజు, నాగేశ్వరరావు, సింధుపల్లవి, రామ్ చరణ్ నాయక్, ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ డిసిసి సెక్రెటరీ బానోతు కిషన్ నాయక్, బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు బానోతు విజయలక్ష్మి, కాంగ్రెస్ నాయకుల రజాక్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.






# స్వాతంత్ర్య సమరయోధులు వల్లెం పుల్లారెడ్డి కన్నుమూత

- నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే గుమ్మడి, పెంకు ఫ్యాక్టరీ యజమానులు

**ఇల్లెందు రూరల్ నవంబర్ 12 నవభూమి ప్రతినిధి:** ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, అందరికీ సుపరిచితులైన పెద్ద మనిషి వల్లెం పుల్లారెడ్డి (90) వృద్ధాప్యంలో సోమవారం రాత్రి వడ్డుగూడెం గ్రామంలోని తన స్వగృహంలో కన్నుమూశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు మండలం ఉమ్మడి చల్లసముద్రం గ్రామ పంచాయతీ తో పాటు ఇల్లెందు పట్టణంలోని వ్యాపార వర్గాలకు, మాధారం, బయ్యారం మండలం వరకు కూడా సుపరిచితులు అయిన పుల్లారెడ్డి మరణం పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు. మంగళవారం ఉదయం జరిగిన అంత్యక్రియలకు బంధు మిత్రులు అనేక మంది వచ్చి కడసారి చూసి నివాళులు అర్పించారు. పుల్లారెడ్డి ఇద్దరు కుమారుల్లో పెద్ద కుమారుడు నర్సింహారెడ్డి పెంకుల ఫ్యాక్టరీ యజమానిగా, చిన్న కుమారుడు విష్ణు వర్ధన్ రెడ్డి పౌల్ట్రీ ఫారం, ఇతర వ్యాపారాల ద్వారా అందరికీ సుపరిచితులు కావడంతో వారిని కలిసి తమ సానుభూతిని తెలియజేశారు. పుల్లారెడ్డి కి నివాళులు అర్పించిన వారిలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీ జిల్లా నాయకులు నాయిని రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ తాటి బిక్షం, మాజీ సర్పంచ్ ఏపె వెంకన్న, పుల్లారెడ్డి బంధువు, చల్లసముద్రం గ్రామ పెద్దలు బైరెడ్డి అనిల్ రెడ్డి, ముకుందాపురం విశ్వశాంతి విద్యాలయం కరస్పాండెంట్ తుమ్మలపల్లి ప్రసాద్, పుల్లారెడ్డి తో స్నేహంగా తిరిగిన మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు చంద్ర రాజేంద్ర ప్రసాద్, పెంకు ఫ్యాక్టరీ యజమానులు చాడ నారాయణ రెడ్డి, మాగంటి ప్రసాద్, ఈదర రామనాథం, వెనిగళ్ళ అనిల్ కుమార్, విక్రంరెడ్డి, బండారు వెంకన్న, బండారు శ్రీనివాస్,







శేఖర్ బాబు, విజయవాడ నుండి మూర్తి కుమారుడు సుస్మన్, ఇల్లెందులో ప్రముఖ వ్యాపారి గోపాల్ సేట్, ఎస్ బి ఐ బ్యాంకు రంగారావు, పుల్లూరి సురేష్, ఆంజనేయపురం ప్రముఖ రైతు ఎనికె వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు యల్లంపల్లి బుచ్చయ్య, నాగుల్ మీరా, వల్లాల రాజయ్య సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు బొగ్గారపు సంగయ్య తదితరులు ఉన్నారు.

# మా బతుకులను గుర్తించండి..సీఎం రేవంత్ రెడ్డి సారూ

- చర్ల శ్రీ గణేష్ ఆటో యూనియన్ ఓనర్స్ అండ్ డ్రైవర్ల విన్నపం



**చర్ల నవంబర్ 12 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ఆటో డ్రైవర్ల పరిస్థితి అగామ్యగోచరంగా ఉందని ఆటో డ్రైవర్లలు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుండి ఫ్రీ బస్సు పథకం పెట్టి ఆటో డ్రైవర్ల పొట్టపై కొట్టారని ప్రభుత్వం ఇస్తానన్న ఆటో డ్రైవర్ల భృతి సాయం తక్షణమే అమలు చేయాలని, మాకు మా కుటుంబాలు ఉన్నాయని, ఆటో మూడు చక్రాలు రోడ్డుపై తిరిగితేనే ఆటో డ్రైవర్ల కుటుంబాలు ఐదేళ్లతో అన్నం తింటారని, ఆటో తిరగకపోతే పస్తులు ఉండాల్సిందే అని అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా ఆటో డ్రైవర్లపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని, ఇకపై ఇలానే ఆటో డ్రైవర్లపై మొండి వైఖరిగా ప్రభుత్వం ఉంటే ఎంతటి ఉద్యమానికైనా సిద్ధంగా ఉన్నామని చర్ల శ్రీ గణేష్ యూనియన్ ఆటో డ్రైవర్లు తెలియజేశారు. చర్ల ఆటో యూనియన్ ప్రెసిడెంట్ పామర్ బాలాజీ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మంచిది కాదని, ఆటో డ్రైవర్ల కుటుంబాలు గత రోజులతో పోలిస్తే ఇప్పుడున్న పరిస్థితి దీనంగా ఉందని తినడానికి తిండి కూడా దొరికే పరిస్థితి లేదని, ఆటో ఫైనాన్స్ కిస్తీలు డ్రైవర్లు దిన దిన గండంగా మారిందని తక్షణమే సీఎం. రేవంత్ రెడ్డి ఆటో డ్రైవర్ల జీవితాలనుదృష్టిలో పెట్టుకొని డ్రైవర్లకు తగు



న్యాయం చేయాలని, గతంలో ప్రతిరోజు ఎనిమిది వందల నుండి వెయ్యి రూపాయల వరకు ఆటో తిప్పుతూ డ్రైవర్లు సంపాదించుకునే వారని ఇప్పుడు కనీసం 200 నుండి 300 రూపాయలు రావడానికి కష్టంగా మారిందని ఈ ఫ్రీ బస్ మహాలక్ష్మి పథకం పెట్టడం వల్ల ఆటో డ్రైవర్ల జీవితాలపై పెద్ద భారం పడిందని అన్నారు. చర్ల నుండి భద్రాచలం రోజుకు నాలుగు ట్రిప్పులు మూడు ట్రిప్పులు వెళ్లే వాళ్ళం అని, ఇప్పుడు ఒక ట్రిప్పు వెళ్లడమే కష్టంగా మారిందని, వెళ్లే సర్వీస్కు ఒక్కొక్క ప్యాసింజర్ దగ్గర నుండి 60 నుండి 70 రూపాయలు తీసుకోగా ఫ్రీబస్ కారణంగా కనీసం 40 నుండి 50 రూపాయలకు ప్యాసింజర్లు బేరాలుతున్నారని, ఈ పరిస్థితి ఇలానే కొనసాగితే మా బ్రతుకులు రోడ్డున పడాల్సిందే అని డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆటో డ్రైవర్ల జీవితాలను దృష్టిలో పెట్టుకొని తగు న్యాయం చేయాలని శ్రీ గణేష్ ఆటో యూనియన్ చర్ల మండలం ఆటో డ్రైవర్ల ఓనర్లు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ గణేష్ ఆటో యూనియన్ ప్రెసిడెంట్ పామర్ బాలాజీ, వైస్ ప్రెసిడెంట్ సంపత్, చల్ల అశోక్, మహేష్, ప్రవీణ్, మనోజ్, వెంకటేష్, తులసి రాం, సాయి గణేష్, మోతి, వాసు, సిద్దు, కంచర్ల సతీష్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# అతిథి అధ్యాపకులకు న్యాయం చేస్తాం

- ఆకునూరి మురళి,విద్యా కమీషన్ చైర్మన్
- గెస్టు లెక్చరర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించాలి
- గెస్టు లెక్చరర్స్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అయిల్ సదానందం గౌడ్

**కల్వకుర్తి,నవంబర్ 12,(నవభూమి ప్రతినిధి):-** గెస్టు లెక్చరర్స్ కు ఉద్యోగ భద్రత కల్పించి,కొనసాగించాలని డిమాండ్ చేస్తూ,తెలంగాణ రాష్ట్రంలోని 405 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత పది సంవత్సరాల నుంచి విధులు నిర్వహిస్తున్న 1654 మంది అతిథి అధ్యాపకులను కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రకారం ఉద్యోగ భద్రత కల్పించి,న్యాయం చేయాలని తెలంగాణ విద్యా కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళి,సభ్యులు చారకొండ వెంకటేష్ హైకోర్టు ఆర్డర్ కాపి అందజేశారు.ఈ సందర్భంగా గెస్ట్ లెక్చరర్స్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సదానందం గౌడు మాట్లాడుతూ,ఐటి శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు జేఎల్ రిక్రూట్మెంటుతో సంబంధం లేకుండా అతిథి ఆధ్యాపకులను మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారము రూ.42,000 జీతం అందించి,సూపర్ న్యూమరీ పోస్టుల ద్వారా ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రభుత్వ కళాశాల బలోపేతానికి అతిథి ఆధ్యాపకులు అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందని అన్నారు.కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచామని,చక్కటి రిజల్ట్స్ ని తెప్పించామని గుర్తు చేశారు.

# టీజీవో సంఘం జిల్లా జాయింట్ సెక్రటరీగా ఎన్ నరేందర్ నియామకం

### చర్ల ప్రభుత్వ కళాశాల సిబ్బంది సహచరుల అభినందనలు



**చర్ల నవంబర్ 12 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల చర్ల లో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం (టి జి ఓ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో జాయింట్ సెక్రటరీగా ఎన్నికైన ఎన్ నరేందర్ ప్రిన్సిపల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల చర్ల ని కళాశాల సిబ్బంది సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా టి జి ఓ. జాయింట్ సెక్రెటరీగా ఎన్నికైన ప్రిన్సిపల్ నరేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గెజిటెడ్ అధికారుల సమస్యలన్నిటిని పరిష్కరించడంలో నేను మరియు జిల్లా నాయకులందరూ కలిసికట్టుగా పనిచేస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా( టిజిఈ జె ఏ సి) సెక్రటరీ జనరల్, టి జి ఓ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు కి, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# కార్తీక మాసం సందర్భంగా శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో అన్న ప్రసాదం వితరణ

**చర్ల నవంబర్ 12 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని ఆయిల్ బంక్ ఏరియాలో వెలిసినటువంటి శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద కార్తీకమాసం సందర్భంగా రెండవ మంగళవారం అన్నప్రసాద కార్యక్రమం దాతలు నిర్వహించడం జరిగింది. ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీ అభయాంజనేయ స్వామి వారి సన్నిధిలో అన్నదానం చేయడం జన్మ ధన్యమైంది అని దాతలు తెలియజేశారు. ఏకాదశి మరియు ద్వాదశి సందర్భంగా రేపు బుధవారం నాడు శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని ఆలయ కమిటీ వారు తెలిపారు. కార్తీక మాస పర్వదినాన అన్న ప్రసాదం స్వీకరించడం వల్ల ఎంతో పుణ్యం కరుణ కటాక్షాలు కలుగుతాయని భక్తులచే నిర్వహించే ఈ అన్నదాన కార్యక్రమం మహా విశిష్టత కలిగి ఉంటుందని భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే అన్న ప్రసాద కార్యక్రమాన్ని విజయవంతం స్వామివారి అన్న ప్రసాద కార్యంలో భాగస్వాములు భక్తులందరూ సహాయ సహకారాలు అందించాలని దాతలు ఎవరున్నా ముందుకు వచ్చిఆలయ కమిటీ వారిని సంప్రదించాలని తెలియజేశారు. మంగళవారం సుమారు 2000 మంది భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామస్తులు అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.





# సన్న ధాన్యం బోనస్ వాగ్దానం అమలు కావడం లేదు

- కొనుగోలు కేంద్రాలలో రైతులకు సౌకర్యాలు కల్పించాలి
- సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి



**సత్తుపల్లి, నవభూమి, నవంబర్ 12 :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానం లో రైతులకు సన్న ధాన్యం కింటాకు రూ.500 బోనస్ లు ఇస్తామని వాగ్దానం చేశారని ఆచరణలో మాత్రం అమలు కావటం లేదని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు అన్నారు.

మంగళవారం సత్తుపల్లి మండలం కాకరపల్లి సొసైటీ ఆధ్వర్యంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ధాన్యం కొనుగోలలో కొర్రీలు పెడుతుండడంతో రైతులు ప్రవేట్ వ్యాపారస్తులకు అయిన కాడికి తెగనముకుంటున్నారన్నారు. క్వింటాకు 2000 రూపాయలు రావడం లేదన్నారు. ప్రభుత్వ మద్దతు ధర కన్నా తక్కువ ధరకు రైతులు ధాన్యం అమ్మటంతో బోనస్ కూడా కోల్పోవాల్సి వస్తుందన్నారు. రైతుల ఒత్తిడి మేరకు ఎట్టకేలకు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినా అవాంతరాలను అధిగమించలేక పోతున్నారన్నారు. ప్రైవేట్ వ్యాపారులకు రాని గన్ని బ్యాగుల కొరత ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ఉండటం వెనుక ఉన్న ఆంతర్యాన్ని ఆయన ప్రశ్నించారు. కొనుగోలు కేంద్రాలలో కనీసం రైతులకు మౌలిక సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. వర్షం వస్తే ధాన్యంపై కప్పడానికి టార్ఫ్లీన్ ఇవ్వటం లేదన్నారు. రైతులే తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. యార్డులో పనిచేస్తున్న హమాలీల చార్జీలు కూడా రైతుల దగ్గర వసూలు చేస్తున్నారన్నారు. తేమ పేరుతో సరిగా ధాన్యం కొనుగోలు చేయడం లేదన్నారు. తారం పేరుతో క్వింటాకు 2కేజీ లు ధాన్యం తీస్తున్నారన్నారు. ఈ ప్రయాసలన్నీ పడలేక ప్రభుత్వంపై నమ్మకం లేక ప్రవేట్ వ్యాపారస్తులను రైతులు ఆశ్రయిస్తున్నారన్నారు. హమాలీ కార్మికులకు బయట రేట్ల కంటే తక్కువగా చెల్లిస్తున్నారన్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో రైతు ధాన్యాన్ని ఎలాంటి కొర్రీలు లేకుండా కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ధాన్యం పై కప్పటానికి పట్టాలు ప్రభుత్వం ఇవ్వాలన్నారు. యాడ్ లో పనిచేస్తున్న హమాలీల కూలి రైతుల దగ్గర నుండి కాకుండా ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు అమర్లపూడి శరత్, కాకర్ల పల్లి గ్రామ కమిటీ నాయకులు బొజ్జ వెంకటేశ్వర్లు, కృష్ణ, ప్రగతిశీ ల హమాలీ కార్మిక సంఘం నాయకులు వాసం శ్రీనివాస్, బట్ట వెంకన్న, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఐటిసి బంధన్ సంస్థ లబ్ధిదారులకు చేయూత

- వివిధవ్యాపారంలో అభివృద్ధి చెందిన ఒంటరి మహిళలు
- ముఖ్య అతిథులుగా ఎంపీడీవో, యంఏఓ, మాజీఎంపీటీసీ







**అశ్వాపురం నవంబర్ 12 నవభూమి:** అశ్వాపురం మండలం మొండికుంట గ్రామములో ఐ టి సి బంధన్ సంస్థ కార్యాలయంలో ఐ టి సి బంధన్ సంస్థ నుండి లబ్ధి పొందిన నిరుపేద ఒంటరి మహిళలు ఏ విధంగా వ్యాపారంలో అభివృద్ధి చెందారు, వారి వారి మాటలతో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లబ్ధి పొందిన మహిళలు మాట్లాడుతూ ఐటీసీ బంధన్ సంస్థకు ముందుగా కృతజ్ఞత తెలియజేశారు. మాకు వెన్నంటే ఉంటూ మాకు జీవన ఉపాధి కొరకు వారి సంస్థ నుండి ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా మా కుటుంబానికి చేదోడు వాదుడుగా ఉంటూ వ్యాపారంకి వారి సొంత డబ్బులతో మాకు వ్యాపారం ఎలా చేయాలని మెలుకువలు నేర్పించి ఎవరికి ఏ వ్యాపారం కావాలో అడిగి తెలుసుకుని మాకు నచ్చిన వ్యాపారాన్ని వారి సంస్థ నుండి మాకు వ్యాపారం కి అయ్యే ఖర్చులు సంస్థ నుండి వస్తువులు ద్వారా ఇప్పించడం జరిగింది. అదేవిధంగా ప్రతి వారం మా ఇంటి వద్దకు వచ్చి వ్యాపారం మెలుకువలు మాకు తెలియజేశారు. మాకు వచ్చిన లాభాన్ని దాచుకోవడానికి మా యొక్క గ్రామాలలో ఉన్న పోస్టల్ డిపార్ట్మెంట్లో ఎకౌంటు ఓపెన్ చేపించి మా పేరు మీద డబ్బులు వేసే విధంగా పోస్టల్ డిపార్ట్మెంట్ వారితో మాట్లాడి మాకు ఎకౌంటు బుక్కులు ఇప్పించారు. మాకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించారు. మేము మా పిల్లలను చదివించుకునే విధంగా మా యొక్క వ్యాపారం ఎంతో తోడుగా ఉన్నది. అదేవిధంగా మా తల్లిదండ్రులు అన్నదమ్ములు ప్రాణ స్నేహితుల కంటే మిన్నగా ఐటిసి బంధన సంస్థ వారికి జీవితాంతం మేము రుణపడి ఉంటామని ఆ సంస్థకు కృతజ్ఞతలు తెలియజేశారు. అదే విధంగా ముఖ్య అతిధిగా పాల్గొన్న అశ్వాపురం ఎంపీడీవో వరప్రసాద్, మాజీ ఎంపీటీసీ కమటం నరేష్, అగ్రికల్చర్ యంఏఓ, పోస్టల్ శాఖ వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఐటిసి బంధన్ సంస్థ వారు ఇంతటి మంచి కార్యక్రమాన్ని 2015 నుండి అశ్వాపురం మండలంలోని చుట్టూ ప్రక్కన గ్రామాలలో సుమారు 1000 మంది నిరుపేద ఒంటరి, వితంతు మహిళలకు ధైర్యం కల్పిస్తూ వారి జీవన ఉపాధికి ఆర్థికంగా సహాయం చేస్తున్న ఆ యొక్క సంస్థవారు ప్రతి వారం లబ్ధిదారుల వద్దకు వెళ్లి వారు చేస్తున్న వృత్తి, కుట్టు మిషన్లు కిరాణా షాపు, కూరగాయలు, ఫ్యాన్సీ, వివిధ రకాల షాపులను వారే స్వతహాగా వారి కాళ్లపై వారు నిలబడే విధంగా ఒక్కొక్క లబ్ధిదారులకు 12,500 చొప్పున రుణ సౌకర్యం కల్పించారు ఈ సంస్థ అంచలంచెలుగా మరి ఎంతో ముందుకు నడవాలని నిరుపేద ఒంటరి వితంతు మహిళలకు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఇలాంటి సహాయం అందించాలని ఆ సంస్థను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వరప్రసాద్, అగ్రికల్చర్ యంఏఓ శంతన్, మాజీ ఎంపీటీసీ కమటం నరేష్, పోస్టల్ శాఖ వారు జగన్, శ్రీలక్ష్మి, మేఘన, పూజిత, లబ్ధిదారులు బంధన్ సంస్థ నిర్వాహకులు వెంకటేష్, వేణుబాబు, చిన్నబాబు, తదితరులు పాల్గొన్నారు

# విద్యుదాఘాతంతో గ్రామ పంచాయతీ కార్మికుని దుర్మరణం



**జూలురుపాడు,నవంబర్ 12(నవభూమి ప్రతినిధి)** మండల పరిధిలోని చింతల తండా లో విద్యుత్ ప్రమాదంలో యువకుడు దుర్మరణం పాలైన సంఘటన జరిగింది. వివరాలలోకి వెళితే బానోత్ తరుణ్ (23) అనే వ్యక్తి గ్రామ పంచాయితి లో గత నాలుగు సంవత్సరాలుగా మల్టీపర్పస్ వర్కర్ గా పనిచేస్తున్నారు.పంచాయతి పనులలో బాగంగా మంగళవారం విద్యుత్ లైన్ క్రింద వున్న చెట్టు కొమ్మలను నరుకుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు చెట్టు కొమ్మలు పైన వున్న 11 కె.వి హై టెన్షన్ వైర్లకు తగలడంతో షాక్ తో తరుణ్ తీవ్ర గాయాలు కాగా కుటుంబ సభ్యులు కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో మృతి చెందినట్లు సమాచారం.తరుణ్ కి ఆరు నెలల క్రితమే వివాహం జరిగింది.అందరితో కలివిడిగా వుండే తరుణ్ మృతి తో చింతల్ తండా గ్రామంలో విషాదాఛాయలు అలుముకున్నాయి.భార్య పల్లవి, కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.గ్రామమంతా శోకసంద్రంలో మునిగిపోయారు.

25 లక్షలు ఎక్స్ గ్రేషియో చెల్లించాలనిటి యు సి ఐ డిమాండ్... మండల పరిధిలోని చింతల్ తండా గ్రామంలో గ్రామపంచాయతీ కార్మికుని గా పనిచేస్తూ ప్రమాదవశాత్తు మరణించిన తరుణ్ కుటుంబానికి 25 లక్షలు ఎక్స్ గ్రేషియ చెల్లించాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (టి యు సి ఐ అనుబంధం) భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదులాపురం గోపాలరావు డిమాండ్ చేశారు. మంగళ వారం తరుణ్ మృతి పై



విలేకరులతో మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం మూలంగా ఆయన మరణించారని ఆవేదన వ్యక్తంచేశారు. గ్రామ పంచాయితీలలో మల్టీపర్పస్ వర్కర్లకు ఇష్టం వచ్చిన విధంగా పనులు చేయిస్తున్నారని, విద్యుత్ పనులు చేసేటప్పుడు సంబంధిత శాఖ అధికారుల పర్యవేక్షణ లేకుండా కరెంటు స్తంభానికి బల్బును అమర్చే కార్యక్రమం గ్రామ పంచయతి కార్మికులతో చేయించుట వలన ఇది జరిగిందని సంబంధిత అధికారుల పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో చనిపోయిన తరుణ్ కుటుంబానికి గ్రామపంచాయతీ వర్కర్స్ కి చెల్లిస్తున్న పది లక్షల రూపాయల ఇన్సూరెన్స్ తో పాటు, 25 లక్షల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్ గ్రేశియ చెల్లించాలని,కుటుంబంలో ఒకరికి ఉద్యోగాన్ని ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా మండల కార్యదర్శి బానోతు ధర్మ ,టి యు సి ఐ జిల్లా కోశాధికారి పెద్దబోయిన సతీష్, రాజశేఖర్,గ్రామపంచాయతీ కార్మికులు బానోతు ధనవంతురావు, రాము, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ఎస్టీలకు సంక్షేమ పథకాలు అందాలి

## ■ ఐటీడిఏ అధికారుల సమావేశంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**కొత్తగూడెం (భద్రాచలం) నవంబర్ 12 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాలు, షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మంగళవారం రాత్రి సారపాక లోని బిపిఎల్ గెస్ట్ హౌస్ చేరుకున్నారు. బిపిఎల్ గెస్ట్ హౌస్ వచ్చిన చైర్మన్, కమిటీ సభ్యులను ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, భద్రాచలం ఆర్టీవో దామోదర్ రావు మరియు ఇతర అధికారులు స్వాగతం పలికారు. అనంతరం బిపిఎల్ గెస్ట్ హౌస్ సమావేశ మందిరంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య మాట్లాడుతూ భద్రాచలంలోని ఐటిడిఎ ద్వారా గిరిజనులకు అందుతున్న వివిధ సంక్షేమ పథకాల అమలు గురించి అధికారులను అడిగి తెలుసుకు న్నారు. గిరిజనులకు సంబంధించిన భూముల సమస్యలు కోర్టు సమస్యలు తప్పనిసరిగా నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, అర్హులైన ప్రతి గిరిజనులకు తప్పనిసరిగా ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏవో



రాంబాబు, ఏ సీఎంఓ రమణయ్య, బూర్గంపాడు తాసిల్దార్ ముజ్జిమిల్ ఖాన్, డిటి రాం నరేష్, ఏటీడీవో చంద్రమోహన్ డిఎస్ఓ ప్రభాకర్ రావు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఎస్టీ కుల బోగస్ ధ్రువీకరణ పత్రాలు పొందిన

# వ్యక్తులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

**చర్ల నవంబర్ 12 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని గత 25 సంవత్సరాలుగా ఎస్టీ బోగస్ కుల దృవీకరణ పత్రంతో లబ్ధి పొందిన గీదా కోదండ రామయ్య పై ప్రభుత్వం చట్టపరమైన క్రిమినల్ చర్యలు తీసుకోవాల్సిందే అని (జెఏసి) చైర్మన్ పాయం మంగళవారం నాడు చర్ల మండల కేంద్రం భద్రాద్రి డిగ్రీ కళాశాలలో ఆదివాసి సంఘాల సమన్వయ కమిటీ జేఏసీ సభ్యుల సమావేశం జరిగినది. ఈ యొక్క సమావేశంలో జాక్ చైర్మన్ పాయం సత్యనారాయణ మాట్లాడుతూ చర్ల మండల కేంద్రానికి చెందిన గీద కోదండ రామయ్య 1988 సంవత్సరంలో స్కూల్ రికార్డును టాపరింగ్ చేసి ఎస్ టి గా నమోదు చేయించి మూడుసార్లు సర్పంచ్ గా పోటీ చేసి గెలిచి రెండుసార్లు ఎంపీపీగా ఎన్నికై ప్రభుత్వాలను మోసం చేస్తూ పదవిని అడ్డుపెట్టుకొని అనేక రాజకీయ పదవులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధి పొందుతూ రాజా లాగా రాజభోగాలు అనుభవించిన సదరు వ్యక్తిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. షెడ్యూల్ ప్రాంతాలలో విచ్చలవిడిగా రెవెన్యూ అధికారులు కొంతమంది గిరిజ నేతరులకు ఎస్టీ బోగస్ సర్టిఫికెట్లు మంజూరు చేస్తున్నారని అన్నారు. హెల్త్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్లో కూడా బోగస్ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు అనుభవిస్తున్న వారు పై కూడా చర్యలు



తీసుకోవాలని ఈ యొక్క కార్యక్రమంలో నాయక పోడు సేవా సమితి సంఘం రాష్ట్ర కార్యదర్శి పున్నం రామకృష్ణ, సీనియర్ ఆదివాసి నాయకులు మాజీ ఎంపీపీ గొంది ముయ్యన్న, సీనియర్ ఆదివాసి కుల పెద్ద సున్నం సుబ్బయ్య, తుడుందెబ్బ డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తాటి లక్ష్మణరావు, ఆదివాసి గిరిజన విద్యార్థి జేఏసీ రాష్ట్ర నాయకులు ఈర్ప ప్రకాష్, నీలం రమణయ్య, పూజారి ఆదినారాయణ, కుల పెద్ద పూజారి కొండబాబు, జిఎస్ పి వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్, గొంది లీలా ప్రసాద్, యాకన బ్రోరసింహారావు, పాయం సన్యాసి, తోలం రామకృష్ణ, ఇర్ప శరత్, కోరం బిట్టు, కణితి భానుప్రకష్, తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లా కలెక్టర్‌పై దాడిని ఖండిస్తూ నిరసన



**గుండాల నవంబర్ 12 నవభూమి:** గుండాల మండలంలో రెవెన్యూ కార్యాలయంలో రెవిన్యూ అధికారులు నిరసన తెలిపారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ పై అక్కడ గ్రామ సభలో దాడి చేశారు. ఆ దాడిని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా రెవిన్యూ అధికారులు నిరసన తెలిపారు. అందులో భాగంగానే గుండాల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ డిప్యూటీ తహశీల్దార్ కార్యాలయంలో నిరసన తెలియజేశారు.

# మత్తుతో భవిష్యత్తును చిత్తు చేసుకోవద్దు




**కారేపల్లి, నవభూమి, నవంబర్12 :** మత్తుతో యువత తమ భవిష్యత్తునా నాశనం చేసుకోవద్దని కారేపల్లి ఎస్సై ఎన్.రాజారాం సూచించారు. మంగళవారం కారేపల్లి ప్రభుత్వం జూనియర్ కళాశాలలో మాదకద్రవ్యాల వ్యతిరేక దినంను జరిపారు. ఈసందర్బంగా ప్రిన్సిపాల్ ఎన్.విజయకుమారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎస్సై మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చాలనే లక్ష్యంతో చదువుపై శ్రద్ధ పెట్టాలని కోరారు. సరదాగా చేసేది బానిసగా మార్చుతుందని యువత మత్తుకు దూరం ఉండాలన్నారు. మాదక ద్రవ్యాలను వినియోగించినా, రవాణా చేసిన కఠిన శిక్షలు ఉంటాయన్నారు. ఆనంతరం విద్యార్ధులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు సుధారాణి, తమ్మిశెట్టి శ్రీనివాస్, శేఖప్రసాద్ తదితరులు పాల్గన్నారు.

# నిషేధిత గంజాయి పట్టివేత: మణుగూరు సిఐ సతీష్ కుమార్

**మణుగూరు నవంబర్ 12 నవభూమి ప్రతినిధి:** నిన్న సాయంత్రం 6 గంటల ప్రాంతంలో ఎస్ఐ ప్రసాద్ తన సిబ్బంది తో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా రాజుపేట ప్రాంతంలోని గ్రౌండ్ వద్ద ఒక వ్యక్తి అనుమానాస్పదంగా ఉండగా అతని విచారించే క్రమంలో పారిపోతుండగా అతనిని అదుపులోకి తీసుకొని విచారించగా అతని వద్ద ఒక కేజీ 350 గ్రాముల గంజాయి దొరికింది తాను రామానుజవరం ప్రాంతానికి చెందిన మణికుమార్ అనే వ్యక్తి వద్ద నుంచి రెండు కేజీల గంజాయిని 35000కొనుగోలు చేసి దానిలో కొంత నేను గంజాయి తాగినాను , అని చెప్పగా నిందితుని అదుపులో తీసుకొని రిమాండ్ చేసి ఈరోజు జైలుకు పంపడం జరిగింది. నిందితుల వివరాలు: షేక్ ఇసాక్, బిటిపి ఎస్ క్యాజువల్ లేబర్ గా పనిచేస్తున్నాడని, నిందితుడు గతంలో ఫిబ్రవరి నెల 2024 సంవత్సరంలో గంజాయి అమ్ముతుండగా మణుగూరు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు రిమాండ్ కి వెళ్లి రావడం జరిగిందని, ప్రస్తుతం రామానుజనం చెందిన వ్యక్తి పరారీలో ఉన్నాడు. ఇట్టి తనిఖీలలో ఎస్ఐ మేడ ప్రసాద్, కానిస్టేబుల్ రవీందర్ రామారావు, పుల్లం దాస్, వెంకన్న పాల్గొనడం జరిగింది



## పగిడేరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

### డిసిఎంఎస్ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు





**మణుగూరు నవంబర్ 12 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం పగిడేరు గ్రామంలో డిసిఎంఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు డిసిఎంఎస్ అధ్యక్షులు కోత్వాల శ్రీనివాసరావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని, రైతులు దళారులను నమ్మకుండా నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని, క్వింటాలుకు ఏ గ్రేడ్ ధాన్యం రూ.2320, సాధారణ ధాన్యం రూ.2300 రేటును నిర్ణయించిందన్నారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని నాణ్యతగా కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని అన్నారు. రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని సక్రమంగా కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొలుగోలు కొరకు రూ.30 వేల కోట్ల నిధులు మంజూరు చేసిందని ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఎలాంటి అవకతవకలు జరుగకుండా చూడాలన్నారు. సన్నధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం 500 రూపాయలు బోనస్ ప్రకటించిందని, ఈ బోనస్ డబ్బులు 10,15 రోజుల తేడాతో జమ అవుతాయి అని రైతులు ఎవరు అధైర్య పడవద్దు అని ఎప్పటికప్పుడు కొనుగోలు చేసిన ధాన్యానికి ఓపీఎంఎస్ చేసి డబ్బులు వచ్చే విధంగా చూడాలని అధికారులను ఆదేశించిన

ఈ కార్యక్రమానికి వ్యవసాయ శాఖ అధికారి ఏడిఏ తాతారావు, మణుగూరు ఎమ్మార్వో రాఘవరెడ్డి,ఎంపీడీవో శ్రీనివాసరావు మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినాకి నవీన్, మాజీ సర్పంచ్ లు తాటి బిక్షం, సావిత్రి, కూచుపూడి బాబు, గాండ్ల సురేష్, ముల్క నరేష్, సైదులు, సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు పనులు కు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** రంగారెడ్డి జిల్లా కొత్తూర్ మండలం చింతగట్టు తాండ నుండి పోల్కొని గుట్ట తండా వరకు 92 లక్ష రూపాయలతో బిటి రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్.. ఈ కార్యక్రమం లో ఎంపీపీ శివ శంకర్ గౌడ్ మండల పార్టీ అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, సిద్దాపూర్ శేఖర్ రెడ్డి,ప్రభాకర్, జంగయ్య, కొమ్ము కృష్ణ లింగారం సురేష్ గౌడ్,రాం చందర్ నాయక్, గోపాల్ నాయక్,రెడ్యా నాయక్, హర్యా నాయక్, తదిరులు పాల్గొన్నారు.

## జూలురుపాడులో మార్కెట్ లేక నష్టపోతున్న పత్తి రైతాంగం

- పద్మ వ్యూహంలా మారుతున్న ప్రధాన రహదారి ఒంటి గుడిసె జంక్షన్
- తక్షణమే మార్కెట్ కమిటీ ఏర్పాటు చేయాలని
- తెలుగు దేశం పార్టీ నేత ఆరేం రామయ్య డిమాండ్





**జూలూరుపాడు, నవంబర్ 12 (నవభూమి ప్రతినిధి)** - గత నలభై సంవత్సరాలుగా జూలురుపాడు మండలంలో పత్తి పంటను సాగు చేస్తున్నారు. ఆనాడు రైతులు పండించిన పత్తి చిల్లర కౌంటర్ ల ద్వారా స్థానిక వ్యాపారులు కొనుగోలు చేసే వారు.దానిని గుంటూరు మార్కెట్ కు తరలించేవారు.కాల క్రమంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో జూలూరుపాడు రాష్ట్రంలో ఆదిలాబాద్,నిజామాబాద్ తర్వాత అతి పెద్ద పత్తి మార్కెట్ గా అవతరించింది. గుజరాత్, మహారాష్ట్ర,తదితర ప్రాంతాలనుంచి బయ్యర్లు వచ్చి పెద్ద ఎత్తున పత్తి కొనుగోలు చేస్తున్నారు.

దీనితో రెండు దశాబ్దాలు క్రితం జూలురుపాడు, ఏనుకూరు మండలాలను కలిపి మార్కెట్ యార్డు ఏర్పాటు చేశారు. ఉప మార్కెట్ పేరుతో ప్రైవేటు స్థలంలో మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో పత్తి కొనుగోళ్లు చేస్తున్నారు. ప్రతి సంవత్సరం కోట్లాది రూపాయలు ప్రభుత్వానికి ఆదాయం వస్తున్నా మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో కనీస సౌకర్యాలు కల్పించడం లో విఫల మయ్యారు.దీనితో వ్యాపారులు కొన్న సరుకు అకాల వర్షాలు వచ్చినపుడు సరియైన రక్షణ కరువై పత్తి తడిసి నష్టపోతున్నారు.కార్మికులు సేద తీరటానికి,భోజనం చేయటానికి వసతి లేదు.మంచి నీటి సౌకర్యం లేదు.మరుగు దొడ్లు లేనందువల్ల మహిళా రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.

మార్కెట్ కు ఒకే మార్గం ఉండుట,స్థలం తక్కువ అక్కడే కాంటాలు వుండుట వలన వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది.

దూర ప్రాంతాల నుంచి రైతులు పండించిన పత్తిని అమ్ముకునేందుకు వాహనాలపై తీసుకొస్తున్నారు. తెల్లవారుజాము సమయానికే మార్కెట్ వద్ద పత్తి లోడుతో వాహనాలు బారులు తీరుతున్నాయి. కాంటాల వద్ద సైతం ఆటోలు, ట్రాక్టర్లు పెద్ద ఎత్తున చేరుతున్నాయి. దీనితో ఒంటి గుడిసె, ప్రధాన రహదారి జంక్షన్ పద్మవ్యూహం లా మారి ప్రయాణికుల ఇక్కట్లు పడుతున్నారు.

వ్యాపారుల ఏజెంట్లు రోడ్ పై వాహనాలు నిలిపి బేర సారాలు చేయడంతో ఖమ్మం కొత్తగూడెం ప్రధాన రహదారి పై వాహనాలకు ఆటంకం కలిగి వాహన దారులకు ప్రమాదం జరిగే అవకాశం మెండుగా ఉంది.మంగళ వారం ఉదయం మార్కెట్ యార్డు వద్ద వే బ్రిడ్జి మరమ్మతుల కు గురి అవడం తో సాయి బాబా గుడి వద్ద గల వే బ్రిడ్జి వద్ద వాహనాలు కిలో మీటర్ దూరం బారులు తీరాయి.దీనితో ట్రాఫిక్ లో వాహన దారుల భాధలు వర్ణనా తీతం.ప్రధాన రహదారి పై భారీగా వాహనాలు నిలుస్తుండటంతో దూర ప్రాంతాల నుంచి రాకపోకలు సాగించే వాహనాలకు ఒక్కో సమయంలో అంతరాయం ఏర్పడుతుంది.

ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుంచి 11 గంటల వరకు పత్తి మార్కెట్ నుంచి సాయిబాబా గుడి సమీపంలో ఉన్న వే బ్రిడ్జి వరకు సుమారు కిలోమీటర్ మేర వాహనాల క్యూ ఇలాగే ఉంటుంది.ఇక్కడ పత్తి వ్యాపారం సుమారు ఆరు నెలలు కొనసాగుతుంది. మార్కెట్ వద్ద రైతులు పడుతున్న ఇబ్బందుల పై ఉమ్మడి జిల్లా తెలుగు దేశం పార్టీ నాయకులు ఆరెం రామయ్య మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం, గిట్టుబాటు ధర కల్పించుట లో మార్కెటింగ్ శాఖ పటిష్టమైన చర్యలు తీసుకోవాలని,ప్రభుత్వం తక్షణమే స్పందించి జూలురుపాడు ను ప్రత్యేక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏర్పాటు చేసి సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.





## దేశంలో మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్న బీజేపీ-యార్ర శ్రీకాంత్






**ఖమ్మం, నవభూమి నవంబర్ 12:** ఖమ్మం అర్బన్ మండల 9వ మహాసభ కామ్రేడ్ సీతారాం ఏచూరి నగర్ కొత్తగూడెం గ్రామంలో షేక్ మీరా సాహెబ్ ఎర్రబోయిన గోవిందరావు బొడ్డు పద్మ అధ్యక్షతన జరిగినది ఈ మహాసభలో సి.పి.ఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్ మాట్లాడుతూ ఈ దేశం మార్పు ఎర్రజెండా తోనే ఉంటుందని ప్రజల కష్టనష్టాలను తీర్చాలన్న వారి యొక్క జీవనస్థితిగతులను మార్పు రావాలన్నా ఈనాటి పరిస్థితుల్లోలి ఎర్రజెండానే ఈ పరిస్థితులను ఈ సమాజ మార్పుకి దోహదపడుతుందని అన్నారు ఈరోజు ఈ దేశంలో మతోన్మాదంతో కొనసాగుతున్న బిజెపి ప్రభుత్వం ప్రజల ఐక్యతను విచ్ఛిన్నం చేసి మత విద్వేశాలు రెచ్చగొట్టి ప్రజలను కష్టాల కొలిమిలోకి నెట్టేసి బడా బూర్జువా వ్యాపారుల లాభం కోసం పనిచేస్తుందని పేద ప్రజలను మధ్యతరగతి ప్రజలను వారి యొక్క జీవన విధానాన్ని దిగజార్చి విధానంగా ఆర్థిక అసమానతలను పెంచి పోషిస్తుంది పెట్టుబడుదారి వ్యవస్థను కొనసాగిస్తూ బూర్జహాలకు లాభం చేకూర్చే విధంగా ప్రభుత్వం పని చేస్తూ రాష్ట్రాల యొక్క హక్కులను భంగం కల్పిస్తూ ఈరోజు బిజెపి ప్రభుత్వం కొనసాగుతుందని కొని ఆడారు భవిష్యత్ కాలంలో ప్రజలు మరింత చైతన్య గురించి ప్రజా పోరాటాల ద్వారా వారి యొక్క సమస్యలను పరిష్కార దిశగా ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ఆర్థిక విధానాల్ని వ్యతిరేకంగా ప్రజా సమూహంతో పెద్ద ఎత్తున ఎర్రజెండా నాయకత్వన పోరాటాలు నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ మహాసభలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ లిసభ్యులు వై విక్రమ్ కళ్యాణ వెంకటేశ్వరరావు జిల్లా కమిటీ సభ్యులు తుమ్మ విష్ణు దొంగల తిరుపతిరావు నవీన్ రెడ్డి బిల్డింగ్ వర్కర్స్ జిల్లా కార్యదర్శి ముధం శ్రీనివాసరావు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ ప్రజానాట్యమండలిలి కార్యదర్శి సదానందం తదితర జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు మహాసభ అనంతరం కార్యదర్శిగా కామ్రేడ్ బత్తిని ఉపేందర్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మండల కమిటీ 21 మందితో ఎన్నుకున్నారు

## ఐటీసీ సంస్థ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాల పంపిణీ



**ములకలపల్లి నవంబర్ 12 నవభూమి:** ములకలపల్లి మండలం కంపగూడెం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 20 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలను అందించిన ఐటిసి సంస్థ.ఆ పుస్తకాలను ప్రదానోపాధ్యాయురాలు ఎల్ సుజాత విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ ఐటిసి సంస్థ ఆధ్వర్యంలో మా పాఠశాలలో చదువుతున్న గ్రామీణ పేద విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. నోట్ పుస్తకాలు తీసుకున్న విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారని, ఐటిసి సంస్థ ఇలాంటి సేవా కార్యక్రమాలు ఇంకా ఎన్నో చేయాలని కోరారు.

## ఓటేసి ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్లను ఎన్నుకున్న విద్యార్థులు

### సార్వత్రిక ఎన్నికలను తలపించేలా.. బ్యాలట్ పద్ధతిలో నిర్వహణ



**ఖమ్మంరూరల్, నవభూమి, నవంబర్ 12:** మండలంలోని ఏదులాపురం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సార్వత్రిక ఎన్నికలను తలపించేలా బ్యాలట్ పద్ధతిలో మంగళవారం ఓటింగ్ జరిగింది. ఈ పోలింగ్ లో 6నుంచి 10వతరగతి విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పాఠశాల ప్రెసిడెంట్ గా 10వ తరగతి విద్యార్థి కె. సూర్య, వైస్ ప్రెసిడెంట్ గా 9వ తరగతి విద్యార్థిని టీ. అఖిలతో పాటు ఒక్కో తరగతిగదికి ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్లను ఎన్నుకున్నారు. ఇవి పాఠశాల ఆధ్వర్యంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, ఉపాధ్యాయుల సమక్షంలో జరిగాయి. ఈ సందర్భంగా దండి సురేష్ మాట్లాడుతూ... విద్యార్థి దశ నుంచే ఓటు హక్కును వినియోగించుకుని విద్యార్థులు ఓటు వేసి నాయకులను ఎన్నుకోవడం అభినందనీయమన్నారు. ఇలా చేయడం ద్వారా ఓటుపై అవగాహణ రావడంతో పాటు చదువు పట్ల పోటీతత్వం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు బి.శివకుమారి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు భాస్కర్రావు, జలంధర్, గడ్డయ్య, మాలతి, శాంతమ్మ, లలిత, భారతి, వెంకట నరసయ్య, గాంధీ, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి రూ. 1.11లక్షల విరాళం

**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** షాద్ నగర్ పట్టణ ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపుతో పలువురు దాతలు స్పందిస్తున్నారు. ఈ నేపద్యంలో కేశంపేట మండలం సంగెం గ్రామానికి చెందిన వినయ్ రెడ్డి నూతనంగా నిర్మిస్తున్న కాలేజీకి 1లక్ష 11 వేల రూపాయలు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా వినయ్ రెడ్డిని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సంగెం గ్రామానికి చెందిన ఇబ్రహీం రఘునాయక్, తిరుపతి రెడ్డి, బాలరాజు, చల్ల శ్రీకాంత్ రెడ్డి, ముబారక్, ఇబ్రహీం, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు

# కమ్యూనిస్టులు సన్నద్ధం కావాలి

- ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని



**గార్ల, నవభూమి, నవంబర్ 12:** కేంద్రం లోమూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి పార్టీ మతోన్మాద విధానాలను అమలు చేస్తూ ప్రమాదకరంగా మారిందని,బిజెపి పార్టీని నిలువరించి భారత రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు కమ్యూనిస్టు కార్యకర్తలు సన్నద్ధం కావాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. ఒక ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనేందుకు మంగళవారం గార్ల కు వచ్చిన ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చాకా అంబేద్కర్ రాజ్యాంగంలో రచించిన లౌకిక ప్రజాస్వామ్య విధానాలకు తూట్లు పొడిచే విధంగా హిందూ మతాన్ని ప్రజలపై బలవంతంగా రుద్దుతున్నారని అందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగం స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని తీసుకొచ్చే లక్ష్యంగా బిజెపి పార్టీ పని చేస్తుందని, ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు, నితీష్ కుమార్ లు వారి స్వార్ధ రాజకీయాల కోసం బిజెపి పార్టీ కి మద్దతునిస్తున్నారన్నారు. తెలంగాణ ప్రజలు ఇష్ట పూర్తిగా కోరుకున్న కాంగ్రెస్ పార్టీ అచరణ సాధ్యం కాని హామీలతో అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఖజానా లో డబ్బులు లేవనే సాకుతో హామీలను అమలు చేయకుంటే ప్రజలను మభ్యపెట్టుతూ కాలం వెళ్ళదీస్తుందని విమర్శించారు. బిజెపి పార్టీ గుంట కాడ నక్కల రాష్ట్రంలో అధికారాన్ని దక్కించుకునేందుకు సిద్ధంగా ఉందన్నారు.కుల గణన,సామాజిక, ఆర్థిక సర్వే పై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన వైఖరి ని వెల్లడించాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైన కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామీలను వెంటనే చేయాలని డిమాండ్ చేశారు.దేశంలో, రాష్ట్రంలో బిజెపి పార్టీ ని నిలువరించేందుకు అభ్యుదయ వాదులు, సామాజిక శక్తులు, వామపక్ష పార్టీలు ఏకం కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి, సిపిఎం నాయకులు జి.రాజారావు, జె.నరసింహారావు,వి.పి వెంకటేశ్వర్లు, ఈశ్వర లింగం, యం.నాగమణి, ఐ.గోవింద్,ఉపేందర్ రెడ్డి, సిహెచ్ ఎల్లయ్య,వివిధ రాజకీయ పార్టీల నాయకులు బి.కస్నానాయక్,జి.గుండా వెంకటరెడ్డి,జి.లక్ష్మణ్ నాయక్,బి.హాతిరాం తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి సర్వేలో ఏ ఒక్కరూ మిస్ కావద్దు

- కలెక్టర్ జితేష్ వి పాటిల్





**భద్రాచలం నవంబర్ 12 నవభూమి ప్రతినిధి:** ఏ ఒక్కరు కూడా మిస్ కాకుండా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ సర్వే ఎన్యూమరేటర్లను ఆదేశించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభమైన నేపథ్యంలో మంగళవారం భద్రాచలంలోని గొల్ల బజార్లో పర్యటించి సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ను పర్యవేక్షించి వివరాల సేకరణలో ఏమైనా ఇబ్బందులు కలుగుతున్నాయా అని ఎన్యూమరేటార్లను అడిగి తెలుసుకున్నారు. ఇబ్బందులు ఉంటే సూపర్వైజర్లకు మరియు ప్రత్యేక అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు.

ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ సర్వేలో భాగంగా ఈనెల 6 నుంచి 8వ తేదీ వరకు ఇంటింటికి స్టిక్కరింగ్ వేయడం జరిగిందని శనివారం నుండి ప్రభుత్వం నిర్దేశించిన ఫారం లో సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ మరియు కుల వివరాలను ప్రతి కుటుంబం నుంచి సేకరించి నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. సర్వే ఎన్యుమరేటర్లు ఎలాంటి పొరపాట్లు చేయకుండా జాగ్రత్తగా వివరాలను పొందుపరచాలని అన్నారు. దాదాపు 57కు పైగా అంశాలలో వివరాలను నమోదు చేయవలసి ఉన్నందున కుటుంబ సభ్యులను ప్రతి అంశం గురించి క్షుణ్ణంగా అడిగి తెలుసుకుని పొందుపరచాలని అన్నారు. అన్ని స్థాయిల స్పెషల్ ఆఫీసర్లు క్షేత్రస్థాయిలో తిరుగుతూ సర్వేలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. నమోదు చేసిన వివరాలను గొప్యంగా ఉంచాలన్నారు. నమోదు చేసిన వివరాలను ప్రతి ఎన్యుమరేటర్ వారికి కేటాయించిన కేంద్రాలలో డేటా ఎంట్రీ సిబ్బంది ద్వారా ఎటువంటి పొరపాటు లేకుండా ఆన్లైన్లో నిర్దిష్ట సమయంలో నమోదు చేయించాలన్నారు. ఈ సర్వే వలన ప్రభుత్వ పథకాలను మరింత సమర్ధవంతంగా రూపొందించడానికి అవకాశం మెరుగవుద్ది కాబట్టి ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం తదితర వివరాలను తమ వద్ద ఉంచుకొని సర్వే కోసం వచ్చే ఎన్యూమరేటర్లకు అందించి వివరాలను నమోదు చేయించుకోవాలనీ ప్రజలకు సూచించారు. అనంతరం రాజుపేట లోని జిపిఎస్ పాఠశాలను సందర్శించి పాఠశాల నిర్వహణ సక్రమంగా ఉండాలని, పిల్లలందరూ పాఠశాలకు వచ్చేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. పిల్లల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా పిల్లలకు గుణకారాలు బాగాహారాలు చిన్న చిన్న లెక్కలు తప్పనిసరిగా వచ్చే విధంగా ఉపాధ్యాయులు నేర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈవో శ్రీనివాస్ మరియు రెవెన్యూ కు సంబంధించిన సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ గృహంలో సర్వే చేసిన సిబ్బంది

**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గృహంలో ప్రభుత్వ సిబ్బంది సర్వే చేశారు. పట్టణంలోని 9వ వార్డులో ఉన్న ఎమ్మెల్యే శంకర్ గృహాన్ని కుల గణనలో భాగంగా మున్సిపల్ కమిషనర్ వెంకన్న తదితర సిబ్బంది సందర్శించారు. ఈ సంధర్భంగా కుటుంబ వివరాలను సేకరించారు. సర్వే సందర్భంగా సిబ్బంది ఎమ్మెల్యేను అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.

తన కుటుంబాన్ని సంబంచిన పూర్తి వివరాలు సిబ్బంది అధికారిక సహకరించి చెప్పడంతో వారు ధన్యవాదాలు తెలిపారు



# వికారాబాద్ జిల్లా కలెక్టర్‌పై దాడిని ఖండించిన

### ఆదివాసీ సేన జిల్లా కమిటీ నాయకులు కుర్సం నాగేశ్వరరావు

### దాడిపైన సమగ్రమైన విచారణ జరపాలి



**బూర్గంపాడు నవంబర్ 12 నవభూమి:** ఇటీవల వికారాబాద్ కలెక్టర్గా పని చేస్తున్నటువంటి ప్రతీక్ జైన్, సిబ్బంది మీద గ్రామస్తులు గ్రామసభలో దౌర్జన్యం చేసి దాడి చేయడం అనేది హేయమైన చర్య అని, ఏదైనా ఉంటే చట్ట పరిధిలో చేయాలే తప్ప ఇలాంటి దాడులకు పాల్పడడం అనేది సబబు కాదు, ఐ టి డి ఏ పి ఓ భద్రాచలం లో ప్రతీక్ జైన్ విధులు నిర్వహించారని, చాలా లోతైన అవగాహనతో నీతి నిజాయితీగా నిబద్ధతతో రాజ్యాంగంలో అనుసరించి చట్టప్రకారంగా పనిచేయగల సమర్థత కలిగిన అధికారి అని, ఇక్కడ కూడా అనేక రాజకీయ కోణాలలో వత్తిడి వచ్చిన తన పని తాను చట్ట ప్రకారంగా పనిచేస్తూ ఐటీడీఏ పరిధిలో ఉన్నటువంటి యావత్ ఆదివాసి సమాజం సగౌరవంగా చెప్పుకునేలా పరిపాలన సాగించారని, సమస్యలు పరిష్కరించడంలో చిత్తశుద్ధి కలిగినటువంటి వ్యక్తి అని అత్యంత పేదవారికి న్యాయం చేయగల సమర్ధుడని ప్రజా సమస్యల పట్ల అవగాహన కలిగిన వ్యక్తి అని అలాంటి అధికారిని రైతులు గ్రామస్తులు సమన్వయంతో పని చేపించాలి తప్ప ఇలాంటి తప్పుడు అవగాహనతో దాడి చేయడం అనేది సబబు కాదని దీనిని ఆదివాసి సేన జిల్లా కమిటీ నాయకులు కుర్సం నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. దీనిమీద ఏమైనా రాజకీయ కోణాలు ఉన్నాయేమోనని అనుమానంగా ఉందని, దీనిపై సమగ్రమైన విచారణ జరిపి దాడి చేసిన వారిని చటప్రకారంగా శిక్షించాలని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్త వహించాలని వారు కోరారు.

# ఆశ్రమ పాఠశాలల్లో వైద్య శిబిరాలు



**టేకులపల్లి నవంబర్ 12 నవభూమి ప్రతినిధి:** మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బాలుర ఆశ్రమ పాఠశాల, కోయగూడెం ఆశ్రమ పాఠశాలల్లో సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహించారు. పిల్లలను పరీక్షించి చికిత్స అందించడం జరిగింది. ఈ సందర్భంగా పిల్లలకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ చలికాలంలో వచ్చే వ్యాధులైన జలుబు ఫ్లూ దగ్గు సైనసైటిస్ బ్రాంకైటిస్ ఆస్తమా వంటి వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సీజన్ లో శ్వాసకు సంబంధించిన వ్యాధులు ఎక్కువగా రకరకాల వైరస్ బ్యాక్టీరియాల వల్ల వస్తాయని ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు ఒకరి నుంచి ఒకరికి వ్యాపించడానికి ఈ చలికాలం చాలా అనుకూలంగా ఉంటుంది. కాబట్టి ముఖ్యంగా ఫ్లూ జలుబు ఉన్న పిల్లలు కచ్చితంగా మాస్కు ధరించాలని చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలని కూల్ డ్రింక్స్ చల్లటి నీరు చల్లటి పదార్థాలు తీపి పదార్థాలు వాడకపోవడం మంచిదని, అదేవిధంగా ఈ చలికాలంలో ఘాటైన సెంటు వాసనలు కూడా చాలామందికి అలర్జీ కలిగించి తీవ్రమైన శ్వాస సమస్యలు కలుగజేస్తాయి. కాబట్టి సెంటు వాడొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవీందర్, అమర్ సింగ్, ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, సూపర్వైజర్ నాగు బండి వెంకటేశ్వర్లు, స్టాఫ్ నర్స్ రేష్మ, ఏఎన్ఎంలు రమా కుమారి, సులోచన, వెంకటరమణ, సునీత తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల లైజన్ సెల్

- ప్రారంభించిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య
- కోరిన వెంటనే కార్యాలయం సిద్ధం చేయించిన సింగరేణి సిఎండి బలరాం







**కొత్తగూడెం నవంబర్ 12 నవభూమి ప్రతినిధి:** సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం ఆదేశాల మేరకు కాలరీస్ కొత్తగూడెంలోని ప్రధాన కార్యాలయంలో ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల లైజన్ సెల్ ను రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిషన్ సభ్యులు కుస్రం నీలాదేవి, రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్, రేణిగుంట్ల ప్రవీణ్, సింగరేణి డైరెక్టర్ పా వెంకటేశ్వర్ రెడ్డి జిఎం పర్సనల్ ఐ ఆర్ కవిత నాయుడు, లైజన్ అధికారి అజయ్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులు ఐక్యంగా ఉండాలని సమస్యలు, కొన్ని విభేదాలు ఉన్నాయని తమ దృష్టికి వచ్చిందని, కమిషన్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేస్తానని, సమస్యలు పరిష్కరించుకుందామని వెంకటయ్య అన్నారు. అలాగే లైజన్ కార్యాలయం లేదని సింగరేణి చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం కు ఒక సమీక్ష సమావేశంలో చెప్పగా, ఈ నెలలో 12వ తేదీ ప్రారంభోత్సవం పెట్టుకోవాలని అన్నారని,ఆ మేరకు ఆయన అన్ని ఏర్పాట్లు చేయించారని, అందుకే ఈరోజు కార్యాలయం ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు.

కొత్తగూడెం రావడం, ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ ని, అందర్నీ కలవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మనమందరం అంబేద్కర్ బాటలో నడవాలని, బోధించు, సమీకరించు, పోరాడు అనే ఆ మహనీయుని స్ఫూర్తి తో మన ముందుకెళ్లాలని సూచించారు. చైర్మన్ ను సింగరేణి అధికారులు, ఎస్సి, ఎస్టీ ఉద్యోగులు ఇతరులు, వివిధ సంఘాల నేతలు ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కు ఘన స్వాగతం పలికారు. తొలుత డైరెక్ట్ పా కార్యాలయం సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిఎం మణుగూరు, ఎస్సి చీఫ్ లైసన్ ఆఫీసర్ దుర్గం రామ్ చందర్, ఓఎస్డి జిఎం ఆఫీస్ ఇల్లందు, ఎస్టి చీఫ్ లైసన్ ఆఫీసర్ వీసం కృష్ణయ్య, సింగరేణి ఎస్సి, ఎస్టి ఉద్యోగస్తుల వెల్ఫేర్ సంఘం ప్రెసిడెంట్ డాక్టర్ ఈ రాజేశ్వర్, జనరల్ సెక్రటరీ అంతోటి నాగేశ్వర రావు, సింగరేణి ఎస్టి ఉద్యోగస్తుల వెల్ఫేర్ సంఘం ప్రెసిడెంట్ ఏ.భాస్కర్ రావు, జనరల్ సెక్రటరీ బి.నాగేశ్వర రావు, సిఎంఓఏఐ ప్రెసిడెంట్ టి.లక్ష్మీ పతి గౌడ్, డిజిఎం (పర్సనల్) ఐఆర్ వింగ్ %ఊ% లైసన్ సెల్ ఇంచార్జ్ కే.అజయ్ కుమార్, గుర్తింపు సంఘం ఏఐటియూసి బ్రాంచ్ సెక్రటరీ రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టియూసి జనరల్ సెక్రటరీ సి.త్యాగరాజన్, ఎస్సి, ఎస్టి యూనియన్ నాయకులు, అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఇకనైనా సంబంధిత అధికారులు
# స్పందించంటూ ప్లకార్డులతో గ్రామస్తుల ర్యాలీ

- వన్యప్రాణులపై దాడి చేస్తే నేరం అవే ప్రజలపై దాడి చేస్తే..? సంబంధిత అధికారులు లేరా..?







**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి నవంబర్ 12 (నవభూమి):** భీమారం గ్రామంలో వన్యప్రాణుల సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని ర్యాలీ చేపట్టిన గ్రామస్తులు. రోజురోజుకు పెరుగుతున్న కోతుల,కుక్కల బెడద నుంచి రక్షించాలంటూ మండల కేంద్రంలో మంగళవారం గ్రామస్తులు బస్టాండ్ ప్రాంతం నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత కొన్ని సంవత్సరాలుగా కోతులు మరియు కుక్కలు ప్రజలపై దాడి చేస్తూ గాయపరుస్తూ పంట పొలాలను ధ్వంసం చేస్తూ రైతులను మరియు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి, రోజు రోజుకి కోతుల సంఖ్య విపరీతంగా పెరుగుతుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, వృద్దులు కోతుల వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ మధ్యకాలంలో కోతుల ఆగడాలకు హద్దు అదుపు లేకుండా పోయింది. ఇండ్లలోకి చొరబడి ఇంట్లోని వంట సామాగ్రి తదితర వస్తువులు ఎత్తుకుపోవడం సరిపాటుగా మారింది. అడ్డుకున్న మనుషులపై దాడి చేసి గాయపరచడం వంటివి తరచుగా జరుగుతున్నాయి. దీనికి తోడు కుక్కలు కూడా ఈ మధ్యకాలంలో వింత వ్యాధి సోకి వీధుల వెంబట తిరుగుతున్నాయి ఇండ్లలోకి చొరబడుతున్నాయి కోతులు, కుక్కల సమస్య పరిష్కరించడం కోసం ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కరించి కోతుల, కుక్కల బెడద నుంచి రక్షించాలని గ్రామస్తులు కోరారు.

# ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారంలో సత్వర చర్యలు చేపట్టాలి

■ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య

**కొత్తగూడెం నవంబర్ 12 నవభూమి ప్రతినిధి:** ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారంలో అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని, నెల రోజుల్లో పరిష్కరించి వాటి నివేదిక అందజేయాలని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశించారు. మంగళవారం కొత్తగూడెం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో భూ, అట్రాసిటీ సమస్యలపై రెవెన్యూ, పోలీస్, సాంఘిక సంక్షేమ, ఇతర శాఖల అధికారులతో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ఐటీడీఏ పీవో రాహుల్, అటవీశాఖ అధికారి కృష్ణ గౌడ్, అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు తో కలసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా పరిధిలో నమోదైన అట్రాసిటీ కేసులు, వాటి పురోగతి డీఎస్పీలు రెహమాన్, సతీష్, కమిషన్ ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన పలు భూ సమస్యలు, అట్రాసిటీ కేసుల గురించిన వివరాలను కమిషన్ ఛైర్మన్ దృష్టికి తీసుకువెళ్లారు. భూ సమస్యలు, అట్రాసిటీ కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులు ఛైర్మన్ ను కోరారు. ఈ సందర్భంగా భూ వివాదాలకు సంబంధించిన కేసులు, అట్రాసిటీ కేసుల పరిష్కారం ఎన్ని రోజుల్లో జరుగుతుందని కలెక్టర్ మరియు పోలీస్ అధికారులను ఛైర్మన్ అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల్లో ఎంతమంది బాధితులకు పరిహారం అందిందని వివరాలను జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ని అడిగి తెలుసుకున్నారు. పంచాయితీ, విద్యాశాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా ఉపాధి కల్పనా శాఖ, జిల్లా వ్యవసాయ శాఖ, వైద్య శాఖ ల పరిధిలో ఎంతమంది ఎస్సీ ఎస్టీ ఉన్నారు,ఎస్సీ, ఎస్టీ సంక్షేమానికి తీసుకుంటున్న చర్యల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో కస్తూరిబా, అంగన్వాడీ కేంద్రాలు ఎన్ని ప్రభుత్వ భవనాల్లో ఉన్నాయి ఎన్ని అద్దె భవనాల్లో ఉన్నాయి అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కింద ఎన్ని పాఠశాలలలో పనులు చేపట్టారు, ఇంకా ఎన్ని పెండింగ్ ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలను తప్పనిసరిగా నిర్వహించాలని అన్నారు. అదేవిధంగా ప్రతి నెల చివరి వారంలో సివిల్ రైట్స్ డే తప్పకుండా నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ కు సూచించారు. గ్రామాలలో నిర్వహించే సివిల్ రైట్స్ డే కు అన్ని కులాలు హాజరయ్యేలా అధికారులు చూడాలన్నారు.





సివిల్ రైట్స్ డే నిర్వహణ కు సంబంధించి సంవత్సర కాలానికి తహసీల్దార్, ఎస్సై కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. సివిల్ రైట్స్ డే అవగాహన కార్యక్రమాల్లో భాగంగా భూ సమస్యలు, మూఢనమ్మకాలు, తదితర సామాజిక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సివిల్ రైట్స్ డే ను నిర్వహించకపోతే చర్యలు ఉంటాయన్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల బాధితులకు పరిహారం అందే విధంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు. భూముల సమస్యలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుని ఎస్సీ ఎస్టీలకు న్యాయం చేయాలన్నారు. బాధిత ఎస్సీ ఎస్టీలకు కమిషన్ అండగా నిలుస్తుందన్నారు. మెస్ చార్జీలు పెంచినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో ఎస్టి, ఎస్సీ లకు ప్రత్యేక కోర్టు మంజూరుకు కృషి చేస్తానన్నారు. భద్రాచలం మొబైల్ కోర్టు న్యాయమూర్తి నియామకానికి తగిన చర్యలు తీసుకున్నట్లు త్వరలోనే అన్నారు. అదేవిధంగా గురుకుల పాఠశాలలో, కస్తూరిబా విద్యాలయాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి నెలకొన్న సమస్యలను గుర్తించాలని, వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని కమిషనర్ బక్కి వెంకటయ్య అన్నారు.

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ**

జిల్లాలో నమోదైన మొత్తం కేసులపై తహసీల్దారుల నుండి ప్రాథమిక నివేదికలు అందాయని, వాటిపై 30 రోజులలో పరిష్కరించి సమగ్ర నివేదికను కమిషన్ కు అందజేస్తామని తెలిపారు.

**జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ**





జిల్లాలో గడిచిన 10 సంవత్సరాలలో 893 ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదయాయని, వాటిలో 31 కేసులు పెండింగ్లో ఉన్నాయని 30 రోజుల్లో పరిష్కరించి సమగ్ర నివేదికలు కమిషన్ కు అందిస్తామని తెలియజేశారు.

**భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ**

ఎస్సీ ఎస్టీలు జిల్లాలో అధికంగా ఉన్నారని, వారి యొక్క సమస్యలు, భూ తగాదాలు త్వరితగతిన పరిష్కరించడానికి అధికారులు తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ కంపెనీలు మాత్రమే కాకుండా ప్రైవేటు సంస్థలలో కూడా ఎస్సీ ఎస్టీలకు ఉపాధి కల్పనలో రిజర్వేషన్ కల్పించాలని దానికి గాను చర్యలు చేపట్టాలని కమిషనర్ ను కోరారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, రాష్ట్ర ఎస్ టి ఎస్ సి కమిటీ సభ్యులు రాంబాబు నాయక్, నారాయణ, ప్రవీణ్,ఆర్టీవోలు మధు, దామోదర్ రావు, షెడ్యూల్ తెగల అభివృద్ధి శాఖ అధికారి అనసూయ, జిల్లా అధికారులు, తాసిల్దారులు ఎస్సీ ఎస్టీ కమిటీ సభ్యులు ఏనుమూరి లక్ష్మీబాయి, రవికుమార్, లావుడియా సామ్య, లకావత్ వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులు తదితరు పాల్గొన్నారు.

# రామవరం మాత శిశు అస్పత్రికి రండి

■ అర్ధరాత్రి పోలీసులతో గెంటించుకునేందుకు సిద్ధంగా ఉండండి

■ పేదలకు ఎంసిహెచ్‌లో అందని వైద్యం

■ ఆసుపత్రి ఉంటుందా? ఎత్తేస్తారా?

**కొత్తగూడెం నవంబర్ 12 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం (రామవరం ) మాతా శిశు ఆరోగ్యం కేంద్రం పేద గర్భిణీలకు వైద్యం అందించడంలో విఫలం అవుతోంది. అనేక మందిని అర్ధరాత్రి ఆసుపత్రి నుండి బయటకు గెంటేస్తున్నారు. అది కూడా బలప్రయోగంతో.. పోలీసులను సైతం ఇందుకు వాడుకుంటున్నారు. 24 గంటలు ఆసుపత్రిలో 2 టౌన్ కు చెందిన పోలీసులు ఇందుకు (అంటే, ఆసుపత్రి లో గొడవలు జరగకుండా చూడటానికి అట ) అందుబాటులో ఉంటున్నారు. మాతా, శిశు ఆరోగ్య కేంద్రం కేంద్రంలో ఇటీవల ప్రసవాల సంఖ్య గణనీయంగా పడిపోయింది. స్త్రీ వైద్య నిపుణులు తగినంత మంది లేరన్నా నెపంతో బయటకు వెళ్లగొడుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత వైద్యం అందుతుందని వస్తే చివరి నిమిషంలో గర్భిణీలను వెళ్ళగొట్టడంతో ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లి వేలకు వేలు ఖర్చు చేయాల్సి వస్తుంది. శాంతాకు కాన్పు కోసం ప్రైవేట్ ఆస్పత్రిలో చేరగా దాదాపు రూ.30 వేలు ఖర్చు అయ్యాయి. అసలికే పేదరికం ఆపై ఈ ఖర్చు ఇవన్నీ పేదలకు శాపంగా మారాయి

**ఇందుకు తాజా ఉదాహరణ ఇది.**

టేకులపల్లి మండలంకు చెందిన గర్భిణీ కల్తీ శాంత ప్రసవం కోసం రామవరంలోని మాతా, శిశు ఆరోగ్య కేంద్రంలో చేరింది. టేకులపల్లి మండలం, బోడు, మోదుగుల గూడెం, కొప్పురాయి పంచాయతీకి చెందిన కత్తి శాంత, తన భర్త కల్తీ రాజశేఖర్లను ఆ ప్రాంత ఆశా వర్కర్ ఈనెల 8న కొత్తగూడెంలోని మాతా, శిశు ఆసుపత్రికి తీసుకు వచ్చారు. శాంతను




హాస్పటలో అడ్మిట్ చేసి, గర్భిణీకి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. రక్తం 10 గ్రాములు ఉన్నప్పటికీ రక్తం తక్కువగా ఉందని, ఓ-నెగిటివ్ గ్రూపు రక్తం ఇచ్చే డోనర్ ని సిద్ధం చేసుకోవాలని కుటుంబ సభ్యులకు సూచించారు. రోగి తరుపు వారు వెంటనే రక్త దాతను సిద్ధం చేసుకున్నారు. సాయంత్రం షిఫ్ట్ మారిన తర్వాత వచ్చే డాక్టర్ మరోసారి గర్భిణీని పరిశీలించి, ప్రసవానికి ఇబ్బంది కరంగా ఉందని, నొప్పులు రావడానికి ఇంజక్షన్ చేశారు.

రెండు గంటల తరువాత ప్రసవం ఇక్కడ కుదరదని, నిపుణులైన స్త్రీ వైద్యనిపులు లేరని, ఇక్కడి నుండి ఖమ్మం, వరంగల్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని ఆదేశించారని శాంత భర్త రాజశేఖర్ వాపోయారు. ప్రసవానికి ఇబ్బందికరంగా ఉందని వెంటనే ఇక్కడి నుండి ఖమ్మం లేదా వరంగల్ ఆసుపత్రి తీసుకువెళ్లాలని బెదిరింపులకు పాల్పడ్డారని రాజశేఖర్ వాపోయారు. తన భార్యకి ఇక్కడే డెలివరీ చేయాలని ఎంత ప్రాధేయపడ్డప్పటికీ (దాదాపు కాళ్లు పట్టు కున్నా) పట్టించుకోలేదని, పైగా ఆసుపత్రి సెక్యూరిటీ గార్డ్తో బెదిరింపులకు పాల్పడ్డారని, వెంటనే వెళ్లిపోవాలని వారు హుకుం జారీ చేశారన్నారు. అయినప్పటికీ కుటుంబ సభ్యులు ఆసుపత్రి ప్రాంగణంలో ఉండడంతో స్థానిక పోలీసు కానిస్టేబుల్ను పిలిపించి బలవంతంగా బయటికి గెంటి వేశారని కన్నీరు పెట్టుకున్నాడు శాంత రాజశేఖర్. భర్త ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

**ఎంత వేడుకున్నా వినలేదు: పెషేంట్ భర్త రాజశేఖర్**

ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవం చేయాలని, ప్రయివేటు ఆసుత్రికి వెళ్లే స్థోమత లేదని వేడుకున్నప్పటికీ వినలేదు. పెళ్లి అయిన 7



సంవత్సరాలకు కాన్పు వచ్చిందని, సుఖ ప్రసవం కావాలని ప్రభుత్వ మాతా, శిశు అసుపత్రికి తీసుకు వచ్చామని చెప్పారు. గత 6 నెలలుగా గ్రామంలో ఆశ వర్కర్లు గర్భిణీకి సరైన పోషక ఆహారం, మందులు, టీకాలు ఇచ్చారని, తీరా పెద్దాసుపత్రికి వస్తే చేదు అనుభవం ఎదురైందని ఆవేదన వ్యక్తం చెశారు. కాన్పు చేయమని, బైటికి వెళ్లాలని చెప్పి పంపారని, అర్ధరాత్రి 1 గంట సమయంలో రోడ్డు మీదకు వచ్చి వాహనాల కోసం గంటల తరబడి వేచి ఉన్నామని, శాంతకు సుఖ ప్రసవం కావాలని, నోప్పులు రావాలని ఇంజక్షన్ వేసిన వైద్యులు ఆమెను బయటకు ఎలా పంపారని, బైటికి వెళ్లిన సమయంలో నొప్పులు వస్తే ఎవరు ప్రసవం చేస్తారని...? బరువెక్కిన హృదయంతో రాజశేఖర్ ప్రశ్నించాడు. 9వ తేదీ రాత్రి 2 గంటల సమయంలో కొత్తగూడెంలోని ఒక ప్రయివేటు అస్పత్రి వెళ్లామని, అక్కడే తన భార్య ఆడబిడ్డకు జన్మనిచ్చిందని, తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నారని వివరించారు . అదే రోజు తనతో పాటు పాల్వంచ, కిన్నెరసాని ప్రాంతం నుండి వచ్చిన మరో గర్భిణీకి ఇదే విధమైన పరిస్థితి ఎదురైందని, వారు కుడా అదే ఆసుప్రతిలో చేరినట్లు. ఆ గర్భిణీ కూడా సుఖ ప్రసవం అయిందని చెప్పాడు. ఇలాంటి పరిస్థితి మరోక ఆడబిడ్డకు రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వేడుకున్నాడు.అస్పత్రి పర్యవేక్షకుడి వివరణ కోసం ఫోన్ లో ప్రయత్నించగా అయన ఫోన్ లిఫ్ట్ చేయలేదు.ఈ ఆసుపత్రి కి కాయకల్ప చికిత్స చేసేదేవరు. పరిస్థితి బాగుపడేదెన్నాడని పలువురు ఎదురు చూస్తున్నారు!